నవతెలంగాణ
ప్రజల పక్షం వహించే దినపత్రిక
మెదక్
1
గురువారం | 03 అక్టోబర్ 2024 | www.navatelangana.com

చౌటకూర్‌లో 'ఆత్మహత్యల నివారణా సదస్సు'



నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని సిఎస్ఐ సెంట్రల్ చర్చిలో ఇన్చార్జి గురువులు ఎం.రవికుమార్ ఆధ్వర్యంలో 'ఆత్మహ త్యల నివారణా సదస్సు'ను బుధవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల యువతి, యువకులు వంద మందికిపైగా పాల్గొ న్నారు. దీనికి ముఖ్య అతిథిగా మెదక్ ప్రాంతీయ మహాసభ చైర్మెన్, ప్రముఖ వేదాంత విద్య వేత్త, మానసిక శాస్త్ర నిపుణులు ప్రొ.డా. రాజేశ్వర్ సొలోమోన్ హాజరై మాట్లాడుతూ.. ఆత్మహత్య నివారణ, శాస్త్రీయ ధృక్పథ అవగాహన గురించి యు వతకు వివరించారు. మరణం అన్నింటికీ పరిష్కారం కాదని, సహనంతో, కష్టంతో నిలబడగలిగినప్పుడే మనుగడ సాధ్యమైతుందన్నారు. అలాగే జోహేల్ వారి బృందం మాట్లాడుతూ.. యువత ఉద్యోగాలు లేక గ్రామాల్లో నిరుద్యో గులుగా మిగిలి ఉన్నారని.. కార్పొరేట్ ఉద్యోగాలకు కావాల్సి నైపుణ్య శిక్షణను ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెదక్ డిసిసి చైర్మన్ రెవ. జార్జ్ ఎబినేజర్,రెవ భాస్కర్, కమిటీ మెంబర్ పాల్గొన్నారు.

మియాపూర్-పటాన్‌చెరు మెట్రో ద్వారా రవాణా సౌకర్యం మెరుగు



నవతెలంగాణ-పటాన్‌చెరు

మియాపూర్, పటాన్‌చెరు మెట్రో రైలు ఆమోదంతో పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంత లక్షలాది మంది కార్మిక, కర్షకులు, విద్యార్థులు, ప్రజలకు రోజువారిగా రవాణా సౌకర్యం ఎంతో మెరుగుపడుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద లోని మహాత్మా గాంధీ ఘాట్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మియాపూర్ నుంచి పటాన్ చెరు వరకు 13.5 కిలోమీటర్ల మెట్రో రైలు ప్రాజెక్టును ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రి వర్గం ఆమోదం తెలపడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మెగా డీఎస్సీ 2024 ద్వారా సుమారు 11వేల మందికి ఉపాధ్యాయుల ఉద్యోగాల్లో అవకాశం వస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకి తీసుకు వెళుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

కార్మికుల పట్ల...
కమిషనర్ కక్ష సాధింపు

- పొద్దున 5 నిమిషాలు ఆలస్యమైతే ఆఫ్‌సెంట్
- జోన్ సెంటర్లకు చీకట్లో నడిచి వస్తున్న కార్మికులు
- తెల్లవారు జామున ఆటోలు తిరగవు..బైక్‌ల్లేవు
- చెప్పినట్లు వినకపోతే తొలగిస్తానంటూ బెదిరింపులు
- మంగళవారం రాత్రి కారు డ్రైవర్‌పై చెయ్యి చేసుకున్న వైనం
- సంగారెడ్డి పోలీసులకు పిర్యాదు చేసిన డ్రైవర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపల్ పట్టణ జనభా 2 లక్షల వరకు చేరింది. ఎప్పుడో 1954 ఏర్పడిన మున్సిపాలిటీ చుట్టూర విస్తరిస్తూ పోతుంది. హైదరాబాద్-పూణే, హైదరబాద్-నాందేడ్ రెండు జాతీయ రహదారుల మధ్య ఉన్న మున్సిపల్ పట్టణంలో 38 వార్డులున్నాయి. 70 వేల మంది ఓటర్లున్నారు. పెరుగుతున్న రియల్ ఎస్టేట్ వల్ల కొత్త కాలనీలు, అపార్ట్‌మెంట్స్, విద్యా, వైద్య సంస్థలు విస్తరిస్తున్నాయి. పారిశ్రామిక ప్రాంతం కావడమే కాకుండా చుట్టూర నాలుగు మెడికల్ కళాశాలలు, పక్కనే ఐఐటీ హైదరాబాద్, జేఎన్‌టీయూ క్యాంపస్, ఐదు ఇంటర్నేషన్ స్కూల్స్ వందల సంఖ్యలో ఆసుపత్రులు, వేల సంఖ్యలో వాప్యార, వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, నివాస స్థలాలు విస్తరిస్తునే ఉన్నాయి. విస్తరిస్తున్న పట్టణ అవసరాలకు తగినంతగా మున్సిపల్ కార్మికుల్ని నియమించట్లేదు. ప్రస్తుతం 300 మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో మహిళలు 80 మంది వరకు ఉన్నారు. పారిశుధ్య, వాటర్ సప్లయి, ఎలక్ట్రికల్ విభాగాల్లో కార్మికులు పనిచేస్తున్నారు.

ఐదు నిమిషాలు ఆలస్యమైతే ఆఫ్‌సెంట్

మున్సిపాలిటీలోని 38 వార్డుల్ని 6 జోన్లుగా విభజించారు. కొత్త బస్టాండ్ సెంటర్‌లో రెండు, పాత బస్టాండ్ సెంటర్‌లో 2, మదీనాహోటల్, చౌరస్తా ఇలా ఆరు జోన్ కేంద్రాలున్నాయి. వీటికి సీజర్లుంటారు. జోన్‌ల వారిగా కార్మికుల్ని విభజించారు. ప్రతి రోజు తెల్లవారు జామున 5 గంటలకు ఖచ్చితంగా జోన్ సెంటర్‌కు రావాలి. అక్కడ జవాన్ కార్మికుల అటెండెన్స్‌ను రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. అటెండెన్స్ వేసిన తర్వాత కార్మికులకు ఆయా వార్డుల్లోని కాలనీల్లో చేయాల్సిన పనుల వద్దకు పంపుతారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట ఖచ్చితంగా పనిచేయిస్తారు. ఆ తర్వాత ఏదైన పిర్యాదు వచ్చినా కుక్కలు, గేదెలు, ఇతర జీవాలో ఏవైనా చనిపోయినా చెట్లు విరిగినా ప్రమాదాలు జరిగినా గోడ కూలినా ఫోన్ చేసి కార్మికుల్ని పిలిపించి పని చేయిస్తారు. అయితే సంగారెడ్డి మున్సిపాలిటీలో కార్మికుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించే కమిషనర్ మాత్రం తెల్లవారు జామున 4.50 గంటలకే జోన్ కేంద్రాల్లోకి వచ్చి ఉంటున్నారు. కార్మికులు ఎవరైనా ఐదు నిమిషాలు ఆలస్యంగా వస్తే వారికి రిజిస్టర్‌లో ఆఫ్‌సెంట్ వేస్తున్నారు. పైగా పురుష కార్మికుల్ని ఏమిరా ఏరా అంటూ దుర్భాషలాడుతున్నాడని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి పట్టణంలో 24.58 కిలోమీటర్ల విస్తీర్ణం కల్గి ఉంది. మున్సిపాలిటీల్లో పనిచేసే కార్మికులంతా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఉన్నారు. వీరంతా కూడా నిరుపేదలు కావడంతో అద్దె ఇళ్లల్లో లేదంటే శివారు ప్రాంతాల్లో చిన్నపాటి రేకుల ఇంటిలో జీవిస్తున్నారు. పట్టణ కేంద్రంలోని జోన్ కేంద్రాలకు డ్యూటీకి రావడం కోసం చీకట్లో 4 గంటలకే తేచి నడుచుకుంటూ వస్తారు. కొందరు ఇంట్లో బైక్‌లుంటే వాటిపై వస్తున్నారు. మహిళలు మాత్రం నడుచుకుంటే రావాలి. లేదంటే ఆటోల్లో రావాలి. అయితే అంత తెల్లవారు జామున ఆటోలు నడవవు. నడిచినా చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు మాత్రమే అదనపు చార్జీలతో నడుపుతారు. కార్మికులు నివాసముంటే ఇళ్ల ప్రాంతాల్లో ఆటోలు నడవవు. కొద్దిగ ఆలస్యమైతే చాలు వెంటనే ఆఫ్‌సెంట్ వేసి జీతం కట్ చేస్తున్న పరిస్థితి ఉందని కార్మికులు వాపోతున్నారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినంత మాత్రమే తమ పనిని మరెవ్వరో చేయరు కథా..? అని ప్రశ్నిస్తే వారిపై కక్షసాధింపుగా డ్యూటీ నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్ఐలు కూడా కార్మికుల్ని బెదిరిస్తూ పనిచేయిస్తున్నారు. రోడ్డు క్లీన్‌గా ఊడ్చడం, చెత్తచెదారం ఎత్తేయడం, డ్రైనేజీ, మురికి కుంటల్ని శుభ్రం చేయడం, కుక్కలు, గేదెలు, పందులు ఇతర జీవాల శవాల్ని ఎత్తేయడం, గడ్డి, చెట్లు తొలగించడం, బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించడం, ముగ్గు పోయడం, పార్కులు , స్కూల్స్ శుభ్రం చేయడం వంటి పనులు చేస్తున్న కార్మికుల పట్ల కక్ష సాధింపు ధోరణి ప్రదర్శిస్తున్న కమిషనర్‌కు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే పగబడ్డినట్లు వ్యవహరిస్తున్నాడని పలువురు మహిళా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెల్లవారక ముందే చీపురు చేతబడ్డి రోడ్డు ఊడ్చే... తట్టపార పట్టి చెత్తచెదారం ఎత్తే...ముక్కు మూసుకుని మురికి కాల్వలు శుభ్రం చేస్తూ పట్టణాల్ని పరిశుభ్రంగా ఉంచే మున్సిపల్ కార్మికులపై కమిషనర్ కక్ష సాధింపుకు పాల్పడుతున్నారు. పొద్దున 5 గంటలకు డ్యూటీ జోన్ల వద్దకు రావాలని హుకుం జారీ చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యమైతే ఆ రోజు డ్యూటీ ఆఫ్‌సెంట్ అంటూ రిజిస్టర్‌లో రెడ్‌మార్క్ పెడుతున్నారు. ఏక వచనంతో దుషించడం, ఇదేమిటని అడిగితే డ్యూటీలోంచి తీసేస్తానంటూ బెదిరించడం సర్వ సాధారణమైంది. కార్మికులన్నా కష్టజీవులన్నా హేయబావంతో చూడదంతో పాటు ఏకంగా కారు డ్రైవర్‌పై దాడి చేసి కొట్టాడు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలి టీలో ఆంక్షల పేరిట కమిషనర్ వ్యవహార శైలి వల్ల కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కారు డ్రైవర్‌పై చేయి చేసుకున్న వైనం

మంగళవారం రోజువారి డ్యూటీలో ఉన్న కమిషనర్ సాయంత్రం పూట వ్యక్తిగత పని మీద వెళ్లారు. అయిన తిరిగే కారు డ్రైవర్‌కు ఏదో ఒక పని చెబితే సరిగ్గా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే సంగారెడ్డి, జోగిపేట, మరో మున్సిపల్ కమిషనర్లు ఒకే చోట ఉన్నట్లు తెలుస్తుంది. ఆ సమయంలోనే డ్రైవర్‌తో రాత్రిపూట పనులు చేయించడంతో అతను నిరాకరించినట్లు చెబుతున్నారు. చెప్పిన పనిచేయవా అంటూ మండిపడిన సదరు కమిషనర్ డ్రైవర్‌పై చేయి చేసుకున్నాడు. చెంపలపై కొట్టి దాడి చేశారు. దీంతో డ్రైవర్ స్థానిక పోలీస్‌లకు పిర్యాదు చేశారు.





అభివృద్ధికి .. అందరి సహకారం ఉండాలి

- వికలాంగులకు స్కూటీలు అందజేత
- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే అన్ని రకాలుగా అందరి సహకారం ఉండాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో గాంధీ జయంతి సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసి సత్కరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చౌక్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ జంక్షన్ సుందరీకరణకు శంఖుస్థాపన చేశారు. వికలాంగులకు స్కూటీలను అందజేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సమీపంలో మానవ వ్యర్థాల శుద్ధికరణ ప్లాంటును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ హితమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మానవ వ్యర్థాల శుద్ధికరణ ప్లాంట్‌ను అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ప్లాంట్ లోపల మొక్కలు పెంచి ఉద్యానవనంగా తీర్చిదిద్దాలని సూచించారు. నిండిన సెప్టిక్ ట్యాంకులోని వ్యర్థాలతో ఎరువులు తయారు చేయడమే ఈ శుద్ధి ప్లాంట్ లక్ష్యమని తెలిపారు. పట్టణానికి అవసరమైన వ్యర్థాలు ఎరువులు ఇచ్చే విధంగా శుద్ధి చేసుకొని ఎఫ్ఎస్‌టిపి కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్‌లో డ్రైనేజీ, సమస్య, రోడ్లు సుందరీకరణ కూడా అన్ని పూర్తి చేస్తామన్నారు. గాంధీ జయంతి, వర్ధంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు ఒక సేవకులుగా నగర ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండడానికి మన నగరాన్ని శుభ్రంగా ఉంచుతున్నారన్నారు. మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే వాళ్ళకి పనిభారం తగ్గుతుందని సూచించారు. ప్రజలకు శుభ్రత పట్ల అవగాహన లేక మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది శ్రమపడుతున్నారని, సేవకులను అందరం సన్మానం చేసుకోవాలన్నారు. 113 మంది మహిళలకు చీరలు, సిబ్బందికి బట్టలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుడి అరెస్టు రిమాండ్



నవతెలంగాణ-మెదక్‌టౌన్

గత నెల 14వ తేదీన మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ఎస్బిఐ ఎటిఎం వద్ద రూ.5 వేలు డిపాజిట్ చేయడానికి వచ్చిన వ్యక్తి వద్ద నగదు అవసరం ఉందని, ఫోన్ పే చేస్తా అని డబ్బులు తీసుకుని ఫోన్ పే చేయకుండా మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ నాగరాజు తెలిపారు. అల్లాదుర్గం మండలం ముస్తాపూర్ గ్రామానికి చెందిన అరవింద్‌ని బుధవారం మెదక్ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఏటీఎం సెంటర్ల దగ్గర డిపాజిట్ చేయడానికి వచ్చిన వ్యక్తులను నమ్మించి డబ్బులు పంపిస్తానని చెప్పి వారి దగ్గర డబ్బులు తీసుకొని వారికి డబ్బులు వచ్చినట్టుగా తప్పుడు మెసేజ్ పంపుతాడని సీఐ తెలిపారు. ఇతనిపై గతంలో నాలుగు వివిధ పీఎస్‌లలో కేసులు నమోదయ్యాయని తెలిపారు. బుధవారం సదరు వ్యక్తిని జ్యుడీషియల్ రిమాండ్‌కు కోర్టులో హాజరు పరిచారు. ఏటీఎం దగ్గర డిపాజిట్ చేయడానికిగానీ, డబ్బులు తీసుకోవడానికిగానీ వచ్చినప్పుడు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

నేడు డప్పూర్‌లో పర్యటించనున్న హరీశ్‌రావు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఫార్మాసిటీ కంపెనీల వ్యతిరేకంగా భూ బాధితులకు అండంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నేడు డప్పూర్‌లో పర్యటించ నున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మున్నూరు రవీందర్ తెలిపారు. ఆయనతోపాటు ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తదితరులు హాజరవుతారన్నారు. కాబట్టి డప్పురు, మల్గి, వడ్డి గ్రామాల భూ నిర్వాసితులు, రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం



నవతెలంగాణ-సంగారెడ్డి

మహాలయ అమావాస్య సందర్భంగా వాసవి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వ ర్యంలో సంగారెడ్డిలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో 250 మంది పేదలకు బుధవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీధర్,ప్రకాష్ విద్యాసాగర్, ప్రదీప్, భాస్కర్, శ్రీనివాస్, ఉమాపతి, నాగరాజు, రాజు, చంద్రశేఖర్,కోట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని మేలిగిరిపేట గ్రామంలో ఇటీవలే నిర్వహించిన సీపీఐ(ఎం) మహాసభల్లో పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్‌ను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా భూషణం టి.అనిల్ , రమేష్ గౌడ్, నర్సింలు, ఏశుబు, ఎండి ఖయ్యూం, దశరథ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మరొకసారి తనను కార్యదర్శిగా ఎన్నుకు న్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజలు, కార్మికులు, రైతులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తానన్నారు. అభివృద్ధి పేరిట హైడ్రా ద్వారా పేదల ఇండ్లు కులగొట్టడం దుర్మార్గమన్నారు. వారందరికీ ప్రత్యామ్నాయంగా ఇండ్లు చూపించాలన్నారు. అలాగే సదాశివపేట పట్టణంలో 12 ఏండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలకు పొజిషన్ చూయించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పోరాటాలు కొనసాగిస్తుందన్నారు.

ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహులు



నవతెలంగాణ-జహీరాబాద్

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొన్నింటి నరసింహులు ఎన్నికయ్యారు. సెప్టెంబర్ 28న సంగారెడ్డి పట్టణంలో జరిగిన ఆ సంఘం జిల్లా 3వ మహాసభలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నూతన జిల్లా కమిటీలో జహీరాబాద్ డివిజన్ నుండి సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా ఏం.రాజ్ కుమార్, అష్పక్, శోభమ్మ బిస్మిల్లా జిల్లా కమిటీ సభ్యులుగా మచ్చేందర్, శివరాజ్, వాజిద్ తదితరులు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా కొన్నింటి నరసింహులు మాట్లాడుతూ.. మహాసభలో చేసిన తీర్మాణాల అమలు కోసం ఉద్యమిస్తామన్నారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

'గండి చెరువు'పై సమావేశం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లి గ్రామంలో గండి చెరువు అంశంపై ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గండి చెరువు ఎఫ్‌టీఎల్ తగ్గింపు, గ్రామ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. కాజిపల్లి సమగ్ర అభివృద్ధి, జీవనోపాధి ,ఆరోగ్యం తదితర అంశాలపై ప్రస్తావించారు. రాజకీయాలకతీతంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో రాబోయే కొద్ది రోజుల్లో మరోసారి ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణతో సంబంధిత శాఖలకు నివేదించడం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ చైర్మన్, అడ్వకేట్ దండే రమాకాంత్, మాజీ సర్పంచులు చిట్ల సత్యనారాయణ, ఆకుల నవీన్, స్థానిక యువత బృందం, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అంతకుముందు గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు.

పేదింటికి సాయం



నవతెలంగాణ-జిన్నారం


మండల కేంద్రంలోని పేదింటికి చెందిన వడ్ల లక్ష్మి కుటుంబానికి స్థానిక విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో రూ.5600 ఆర్థిక సహాయాన్ని బుధవారం సంఘం ప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమంలో వడ్ల బిక్షపతి, రామ్మూర్తి, ఆనంద్ విష్ణుమూర్తి, జీతాచారి, హనుమంత్ అరవింద్ చింటు బృందం పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-న్యాల్‌కల్ : విద్యుత్ వైరు షార్ట్ సర్క్యూట్‌తో వడ్డీ గ్రామంలో ఓ ఇల్లు దగ్ధమైంది. స్థానికులు, రెవెన్యూ అధికారులు తెలి పిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన కాశీనాథ్ ఇంట్లో బుధవారం ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ జరిగింది. దాంతో వంట సామాగ్రి, ఫ్రిజ్, నగదు పూర్తిగా కాలిపోయి సుమారు రూ.8 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోతున్నాడు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరాడు. విద్యుత్, అగ్నిమాపక అధికారుల నష్టపరిహారం అంచనా విలువ నివేదిక రిపోర్టును జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్టు ఆర్ఐ శ్యామ్ రావు తెలిపారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలని టీయూడబ్ల్యూజే ఐ జెయు సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి ఐబిలో అప్లికేషన్ ఫామ్‌ను బుధవారం విడుదల చేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ.. అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇంటి స్థలాలను మంజూరు చేయడమే లక్ష్యంగా వివరాలను సేకరిస్తున్నా మని, దరఖా స్తు ఫారమ్‌ను ఈ నెల 15 లోపు సమర్పించాలన్నారు. ఈ వివరాలను రాష్ట్ర యూనియన్‌కు అందజేస్తామన్నారు. తమ సంఘం పోరాటం ఫలితంగా వేలాది మందికి ఇంతకు ముందు స్థలాలు వచ్చాయన్నారు. దశాబ్దాలుగా పని చేస్తున్న ప్పటికీ ఇంకా అనేక మందికి రాలేదన్నారు. అందువల్ల అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వంతో మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరాహత్ అలీ ఇతర ముఖ్య నేతలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షుడు ఎమ్ ఎ కే ఫైసల్ సూచన మేరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి వివరాల సేకరణ ప్రారంభమైందన్నారు. సంగారెడ్డి పట్టణం, మండలం, కంది మండల దరఖాస్తు ఫారంలను జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరికి, ప్రధాన కార్యదర్శి విష్ణు, స్టేట్ హౌస్ సైట్స్ కమిటీ సభ్యుడు అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా వైస్ ప్రెసిడెంట్ సిద్ధిఖ్, శ్రీను, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరిఫ్‌లకు అందజే యాలన్నారు. పటాన్‌చెరు జర్నలిస్టులు దరఖాస్తు ఫారం లను యూనియన్ బాధ్యులకు అందజేయాలన్నారు.ఈ నెలాఖరున హైద్రాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి జర్నలిస్టు పాల్గొనాలని కోరారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి జర్నలిస్టు కూడా వివరాలను నిర్ధీత గడువులోపు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ కృష్ణ, రాష్ట్ర హౌసింగ్ సైట్ కమిటీ సభ్యుడు అన్వర్, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్య క్షులు మొహమ్మద్ సిద్దిఖ్, మసూద్ ఇంతి యాజ్ ఖాన్, కమ్మరి పాండు,శ్రీను,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కుల రహిత సమాజమే కేవీపీఎస్ లక్ష్యం

- అంబేద్కర్, పూలే వంటి మహనీయుల ఆశయ సాధన కోసం కృషి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్
- ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

కుల రహిత సమాజ ఏర్పాటు కేవీపీఎస్ లక్ష్యమని.. అంబేద్కర్, పూలే వంటి మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేద్దామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో కేవీపీఎస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా 1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుల వివక్ష, అంటరానితనంపై వందలాది గ్రామాల్లో సర్వేలు, అధ్యయనాలు నిర్వహించి.. సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందన్నారు. వందల సంఘాలను ఐక్యం చేసిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారి పోరాటాలు నిర్వహించి జస్టిస్ పున్నయ్యా కమిషన్ సాధించిన ఘన చరిత్ర కేవీపీఎస్‌కు ఉందన్నారు. 2004 నుంచి పోరాడి.. 2013లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించిందన్నారు. రాష్ట్రంలో దళితుల పైన జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని ఉద్యమాలు నిర్వహించి బాధితులకు బాసటగా నిలబడిందన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారులు , డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందన్నారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన మాట ప్రకారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం క్రింద ప్రతీ కుటుంబానికి రూ.12లక్షలు ఇవ్వాలని.. కులాంతర వివాహాలు చేసుకున్న వారికీ పొత్సాహకం రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. వారిలో అర్హత కల్గిన వారికీ ఉద్యోగ, ఉపాధి అవకాశలు కల్పించాలన్నారు. సబ్ ప్లాన్ ద్వారా దళిత వాడల అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయ సాధన కోసం కేవీపీఎస్ పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్, దాస్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు, మహేష్, ఎం.యాదగిరి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్, సీనియర్ పాత్రికేయులు కృష్ణ, కేవీపీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెూంగార్డ్ గోపాల్‌కు మెరుగైన చికిత్స

- చికిత్సను ప్రభుత్వమే భరిస్తుంది
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ఏఐజి ఆసుపత్రిలో గోపాల్‌ను పరామర్శించిన కలెక్టర్, ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

మల్కాపూర్ పెద్దచెరువు వద్ద అక్రమ కట్టడాల కూల్చివేత సమయంలో అనుకోకుండా జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న హెూంగార్డ్ గోపాల్‌ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, . జిల్లా ఎస్పీ రూపేష్ బుధవారం పరామర్శించారు. గోపాల్‌కు అందుతున్న చికిత్స గురించి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డితో చర్చలు జరిపారు. గోపాల్‌కు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సూచించారు. కాగా గోపాల్ త్వరగా కోలుకుంటారని.. రెండు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హెూంగార్డు గోపాల్‌కు జరిగే అన్ని వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యంతో, న్యూరో సర్జన్ డాక్టర్ల తోనూ జిల్లా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు చర్చలు జరిపి.. గోపాల్ ఆరోగ్య పరిస్థితిని ఆయనకు అవసరమైన అన్ని చికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోపాల్‌కు పూర్తి ఆరోగ్యానికి అవసరమైన అన్ని సేవలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఆయనకు అవసరమైన స్పీచ్ థెరపీ మరియు ఫిజియోథెరపీ వంటి సదుపాయాలు కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ.. గోపాల్ ఆరోగ్య విషయమై ఎస్ఐ స్థాయి అధికారితో నిత్యం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ అతనికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని, సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. వారితోపాటు జిల్లా వైద్యధికారిణి గాయత్రి, ఏ ఐ జి ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో నేడే ఎస్వీ మాల్ ప్రారంభోత్సవం

- హాజరుకానున్న సినీ హీరోయిన్ రాఖీ కన్నా, ప్రముఖులు



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రపంచ స్థాయి మోడల్‌గా జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్వీ షాపింగ్ మాల్‌ను ప్రముఖ హీరోయిన్ రాశి ఖన్నా చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయను న్నట్టు మాల్ యజమాని అల్లాడి నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహరాజ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్, మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్‌రావు, జహీరాబాద్, నిజామా బాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు, సూర్యనారాయణ గుప్త, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్‌లు హాజరవుతు న్నార న్నారు. వస్త్ర వ్యాపారంలో జహీరాబాద్ నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి జిల్లాలో నూతన ఒరవడిని సృష్టించాలన్న లక్ష్యంతో ప్రపంచ స్థాయి మోడల్స్‌తో కూడిన నూతన వస్త్ర సముదాయాన్ని అల్లాడి, జాజు కుటుంబాలు కలసి ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణలోని వివాహాది శుభకార్యాలకు బట్టలను కొనుగోలు చేసేవారు ఇక పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా జహీరాబాద్‌లోనే అన్ని విధాల సౌకర్యాలను కల్పించినట్టు చెప్పారు.

పేదల ఇండ్లను కూల్చడం సరికాదు

- హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజలు భయంతో ఉంటే ప్రభుత్వానికి మంచిది కాదని.. హైడ్రా కూల్చివేతలతో అదే జరుగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడ టీఎస్ ఆర్ కాలనీలో బుధవారం ఆయన పర్యటించారు. ఇటీవల హైడ్రా కూల్చివేతల్లో శిథిలమైన పేదల ఇండ్లను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి ధైర్యం కల్పించారు. పేదల కోసం నిరంతరం సీపీఐ పోరాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. 58,59 జీవోలో పేదల ఇళ్లను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం కష్టపడి పక్కగా నిర్మించుకున్న అన్ని అనుమతులు ఉన్న పేదల ఇళ్లను కూల్చివేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 6లో ఉందా లేదా 12 లో ఉందా అని అధికారులు తేల్చాలన్నారు. ఒకవేళ చెరువులు, కాలువలు ఉంటే నిరభ్యంతరంగా తీసుకోవచ్చు అన్నారు. అదేవిధంగా అనుమతులు ఇచ్చింది ఎవరు దాని వెనకాల ఉన్న పెద్దలు ఎవరు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. అధికారులు బాధితుల పట్ల నిరంకుశ వైఖరిని మానుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఉద్దేశం మంచిదే అయిన ఈ విధమైన చర్యలు సరైనవి కావన్నారు. అసలు చెరువులు కాలువలు సంబంధం లేకుండా ఉన్న ఇళ్లను కూల్చివేయడం అభ్యంతరకరమన్నారు.ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. పేదోళ్ల ఇండ్లు కూల్చివేయడం వలన ప్రజలకు కూడా నష్టం జరుగుతుందన్నారు. ఈ కూల్చివేతలపై గౌరవ హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు ఆలోచించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు సీపీఐ ఆధ్వర్యంలో అండగా ఉంటామన్నారు. బాధితుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు, సీపీఐ(ఎం) నాయకులు నర్సింహారెడ్డి, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
గురువారం | 03 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాల యంలో అల్లిపూర్‌కి చెందిన పద్మమ్మ భర్త దశ్రత్‌కి రూ.24,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, యువ నాయకులు మిథున్ రాజ్ , శివప్ప, దీపక్ అప్పి తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి జయంతి సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి రోగులకు బుధవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు కిష్టారెడ్డి చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్, సోదరులు సుధాకర్‌రెడ్డి రమేష్, నాయకులు పాల్గొన్నారు.



స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ

నవతెలంగాణ-ఝరాసంగం



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం చేపట్టిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమానికి జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై నరేష్, ఎంపీడీవో సుధాకర్, ఏపీవో రాజ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి సరస్వతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

యావత్తు ప్రపంచంలోని తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలందరికీ ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మైనార్టీ గురుకుల విద్యార్థిణులకు ఎంబీబీఎస్ సీట్లు

నవతెలంగాణ-జహీరాబాద్

అల్గోల్ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల విద్యార్థులు నీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎంబిబిఎస్ సీట్లను సాధించారని బాలికల కళాశాల ప్రిన్సిపల్ రుబీనా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ హైస్కూల్, జూనియర్ కళాశాల బాలికల (1) అల్గోల్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ అండ్ సొసైటీకి చెందిన 206 మంది విద్యార్థులు 2024 యూజీసీ నీట్‌లో పాల్గొన్నారని తెలిపారు. 137 మంది విద్యార్థులు (85 మంది బాలురు మరియు 52 మంది బాలికలు) విజయవంతంగా అర్హత సాధించారన్నారు. మొదటి దశ కౌన్సెలింగ్‌లో 22 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ మెడికల్‌లో ఉచిత సీట్లు పొందారన్నారు. రెండో, మూడో దశ కౌన్సెలింగ్‌లో అదనంగా 50 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తాన్నారు. మొత్తంగా ఏడుమంది బాలికలు విద్యార్థులు ఉచిత ఎంబిబిఎస్ సీట్లు పొందారు. ఈ సందర్భంగా అల్గోల్ గర్ల్స్ (1)లో విద్యను అభ్యసించి సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-సదాశివపేట, నారాయణఖేడ్‌రూరల్, కొండాపూర్









కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సదాశివపేట పట్టణంలోని సంఘం కార్యాలయం ఎదుట, తంగడపల్లి గ్రామంలో, నారాయణఖేడ్ పట్టణంలో సీఐటీయూ కార్యాలయం ఎదుట, కొండాపూర్ మండల కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయం ఎదుట, చౌటకూర్ మండల కేంద్రంలో కేవీపీఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సదాశివపేటలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింలు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి మల్లేశం, నారాయణఖేడ్‌లో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంబల సంతోష్, సీఐటీయూ ఏరియా బాధ్యులు రమేష్, కొండాపూర్‌లో కేవీపీఎస్ మండలాధ్యక్షులు శీను, చౌటకూర్‌లో కేవీపీఎస్ మండల అధ్యక్షులు రాజు వేర్వేరుగా మాట్లాడుతూ.. సంఘం ఏర్పడిన నాటి నుంచి కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న దన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం పోరాడిందన్నారు. భవిష్యత్తులోనూ కుల రహిత సమాజం కోసం మహనీయుల ఆశయ సాధన కోసం పోరాడుతామన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తం కింద రూ.12 లక్షల ప్రతీ కుటుంబానికి ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయా లన్నారు. ఈ కార్యక్రమాల్లో సదాశివపేటలో వ్యవసాయ కార్మిక సంఘం సంఘం నాయకులు ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, వివిధ సంఘాల నాయకులు మధుకర్, సురేష్, బందయ్య, బాలరాజు, ఆనందం, రాచయ్య నర్సింలు, ఎల్లయ్య మైపాల్, మల్లయ్య శ్రీనివాస్, నారాయణఖేడ్‌లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అర్జున్ , డీవైఎఫ్ఐ సభ్యులు మహిపాల్, ఎస్ఎఫ్ఐ సతీష్, కొండాపూర్‌లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పాషా, నాయకులు రాజు, చౌటకూర్‌లో కేవీపీఎస్ ఉపాధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి గంగారం, గ్రామ నాయకులు కరుణాకర్, ప్రేమ్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మహాలక్ష్మి పథకం ఓ వరం

నవతెలంగాణ-కొండాపూర్



మహాలక్ష్మీ పథకం నిరుపేద మహిళలకు వరంలాంటిదని సైదాపూర్ మాజీ సర్పంచ్ వంశీ గౌడ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండల పరిధిలోని సైదాపూర్‌లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా లబ్దిదారులకు ఎల్పీజీ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, రాజు లబ్దిదారులు పాల్గొన్నారు.



క్రీడలతో శారీరక ధారుఢ్యం

నవతెలంగాణ-రాయికోడ్

క్రీడలతో మానసికల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని తాజా మాజీ సర్పంచ్ కేదరీ నాథ్ పాటిల్ అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు క్రీడల్లో రాణించిన వారికి ప్రోత్సాహకాలు అందజేస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం క్రీడలకు ప్రత్యేక కోట కేటాయిస్తున్నారన్నారు.కార్యక్రమంలో నాయకులు సతీష్ కులకర్ణి, విట్టల్, తుకారాం, మక్బుద్, క్రీడాకారులు కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేయాలి

గాంధీ చూపిన బాటలో నడుద్దాం : కలెక్టర్

నవతెలంగాణ-సంగారెడ్డి



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి క్రాంతి వల్లూరు , జడ్పీసీఈఓ జానకిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ భారతదేశానికి శాంతి, అహింస, సత్యం వంటి సూత్రాల ద్వారా మార్గదర్శనం ఇచ్చారన్నారు. ముఖ్యంగా గాంధీజీ ఆశయాలు, ఆలోచనలు మన జీవితాలలో నేటికీ ఎంతో ప్రాముఖ్యంసంతరించుకున్నాయి.నేటి యువతకు గాంధీజీ సిద్ధాంతాలను, ఆదర్శాలను పాటించాలనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు ద్వారకా రవి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ గంజి మైదాన్‌లో గల గాంధీ విగ్రహానికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ.. పట్టణం లో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కనబడుతున్నదని.. పట్టణ వాసులందరూ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేధించుకోవాలన్నారు. హైడ్రా విధివిధా నాలు ఏంటో ప్రజలకు తెలియజేయాలని.. నీటి వనరుల కోసం ప్రభుత్వ భూముల కోసం భాగ్యనగరం గతంలో భవిష్యత్తులో ఎలా ఉంటుందో వివరించాలని కోరారు. ఒక ఆడబిడ్డను అవమాన పరుస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని వారి పైన సైబరాబాద్ కమిషనర్‌కి ఫిర్యాదు ఇస్తామన్నారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాము లు, డాక్టర్ రాజు గౌడ్, కౌన్సిలర్లునాగరాజ్, వాసు, రమేష్, మాణిక్‌రావు,రాజేశ్వరరావు దేశ్పాండే తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు..యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిజిసిసి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై గంజి మైదాన్ వద్దగల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గాంధీ చూపిన శాంతి మార్గంలో నడవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞానమంజరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు మాట్లాడుతూ.. నేడు భారతదేశ ప్రజాస్వామ్యానికి, లౌకిక తత్వానికి ప్రమాదం పొంచి ఉందని..గాంధీ ఉద్యమ, పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకొని రాబోయే తరాలను దృష్టిలో పెట్టుకొని దేశంలో లౌకిక తత్వాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పి .శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి. సాయితేజ, జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రభాకర్, పి. నరేందర్, బి. అశోక్, బదురుద్దీన్, ధనరాజ్, సురేష్, కృష్ణ, రవీందర్, పద్మావతి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి, వాసవి క్లబ్స్ సంగారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వేర్వేరుగా పూలమాలలు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, టీజెస్ యువత అధ్యక్షులు డి.పాండు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధికారులు వి ఎన్. చంద శ్రీధర్, వి ఎన్. పుల్లూరు ప్రకాష్, జిల్లా వైస్ గవర్నర్ ఇరుకుల్ల ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ రూరల్ : నారాయణాఖేడ్ మండల పరిధిలోని అబ్బెందా గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవారెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ సెట్కార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశానికి స్వతంత్రం సాధించిన నాయ కుల్లో అగ్రగన్యుడు మహత్మ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, మున్సిపల్ వైఫ్ చైర్మెన్ శంకర్ సెట్, పీసీసీ సభ్యులు శంకరయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ పట్టణంలో గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రూబిన నజీబ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

ఎన్నారై గుర్రపు మచ్చేందర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

జహీరాబాద్ : జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాటాడుతూ.. అహింసా, సత్యాగ్రహాలే ఆయు ధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించిన ఘనత గాంధీ మహాత్ముడికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, షేక్ ఫరీద్, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ మచెందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు మాజీ వైస్ చైర్మన్ కాజా మియా, శుక్లవర్ధన్ రెడ్డి, శేఖర్, మోతిరం, రాములు నేత తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్‌లో గల మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యం, అహింస పద్ధతుల ద్వారా దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహెూన్నత నాయ ుకుడు మహత్మ గాంధీఅని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసా య మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్‌కుమార్, జిహె చ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులుఅష్ఫల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని చిట్కుల్ గ్రామంలో మహత్ముడి విగ్రహానికి మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రపంచా నికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వి.నారాయణరెడ్డి, కృష్ణ,చాకలి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో మహాత్మా గాంధీ155వ జయంతిని నిరాడంబరంగా నిర్వహించి, ఆయన విగ్రహానికి ఘన నివాళ్లర్పించారు. గాంధీజీ బోధించిన అహింస, సత్యం, సరళతల శాశ్వతమైన వారసత్వం, ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో ప్రతిధ్వనిస్తూనే ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.రెజా, పూర్వ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఏ.రామారావు, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బందన్ కుమార్ మిశ్రా, గీతం ఎస్టేట్ అధికారి డీవీవీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : పట్టణంలోని పెద్దచెరువు దగ్గర గల గాంధీ విగ్రహానికి అమీన్ పూర్ మున్సిపల్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళ్లర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ కౌన్సిలర్ మున్నా, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ బైస సుధాకర్ యాదవ్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, ప్రధాన కార్యదర్శులు దండు రమేష్ యాదవ్, మహ్మద్ సలీం, ఆలయ ధర్మకర్తలు లక్ష్మీకాంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : మున్సిపాల్టీ పరిధిలోని బీసీ కాలనీలో మహాత్ముడి విగ్రహానికి కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి స్థానికులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు అహింసా మార్గంలో నడుస్తూ శాంతి స్థాపనకు కృషి చేయాలని కోరారు. అదే మహాత్ముడికి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహా రాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్వాల్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహత్మునికి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలు చిర స్మరణీయమని కొనియాడారు.

బొల్లారం పాత మున్సిపాల్టీలో గల గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కొత్త మున్సిపాలిటీ భవనంలో గాంధీ చిత్ర పటానికి నివాళ్లర్పించారు. బొల్లారం మున్సిపాలిటీకి ఎంతో సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి వారికి బెస్ట్ వర్కర్‌గా ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారిఅనిల్ కుమార్ రెడ్డి,కమిషనర్ మంగత యారు, ఆర్వో నరసింహులు,కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్‌లు ,బిల్ కలెక్టర్లు, మున్సిపాల్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఝరాసంగం : మండలంలోని ఎల్గోయి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేసి గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నర్సింలు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు పంచాయ తీల్లో కేవలం రెండు గ్రామసభలు మాత్రమే నిర్వహించేవారని.. ప్రస్తుతం నాలుగు గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంగీత గుండప్ప, ఏఎన్ఎం ఎలిసా, వివో లీడర్లు, గ్రామస్తులు శంకర్, ఖాయం, ప్రభు, శివరాం,సాబేర్ నాగేష్ పాటిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతి నగర్ కార్పొరేటర్లు పుష్ప, సింధు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ లలిత, వైస్ చైర్మెన్ రాములు గౌడ్ జాతిపితకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

హత్నూర : మండల పరిధిలోని లింగాపూర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శంకర్ హాజరై మాట్లాడుతూ.. అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధ హస్తాల నుంచి భారతదేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, గ్రామ యువకులు చార్ల సందీప్, మణిదీప్, నరేష్, మల్లేశం, దుర్గయ్య, నరసింహులు, రాములు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాసాల గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సహకారం చేయడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బైసాని వెంకటేష్ గుప్తా, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్, ప్రభు, నజీర్ అహ్మద్, కొట్టంల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

> జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడకలను జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు పిలుపునిచ్చారు.

మనూర్ : నాగలిగిద్ద, మనూర్ మండల కేంద్రాలలతో పాటు గ్రామాల్లో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. దేశం కోసం వారు చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మునిపల్లి : మండల కేంద్రమైన మునిపల్లి తహసీల్దార్ కార్యాలయంతో పాటు మేళసంగం, పెద్దగోపులారం, బుసారెడ్డిపల్లి, బుదేరా, కంకోల్, అంతారం తదితర గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి, చిత్ర పటానికి ఆయా శాఖల అధికారులు, నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో డాక్టర్ హరినందన్ రావు, డిప్యూటీ తహసీల్దార్ కృపానందం, మాజీ ఎంపీటీసీలు పాండు, మనోహర్, ఆర్ ఐ సురేష్, మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ రమేష్, సీపీఐ(ఎం) మండల నాయకుడు రమేష్ గౌడ్, ఆయా శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు , మున్సిపల్ అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సదాశివపేట ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కన్యకా పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి, గాంధీచౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిద్దాపూర్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కోదూరు అంజయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి ప్రకాశం, వాసవి క్లబ్ అధ్యక్షులు బుగ్గారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాండురంగం, కోశాధికారి బుస భరత్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండల వ్యాప్తంగా తహసీల్దార్, వ్యవసాయ, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద గాంధీ జయంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్, ఉపతహసీల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ శ్యామ్ రావు, మండల ఏవో అభినాష్ వర్మ, గ్రామ అధికారులు ధనరాజ్, గౌసుద్దీన్, లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు జగన్నాథ్ రెడ్డి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

రేజింతల్ గ్రామపంచాయతీలో సెక్రెటరీ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం 2024 - 2025 సంవత్సరం ఉపాధి హామీ చట్టం పనుల ప్రణాళికపై గ్రామసభల్లో చర్చించారు. ఈ సమావేశంలో సెక్రెటరీ అరుణ జ్యోతి ,ఏఎన్ఎం పుణ్యవతి, ఏపిపిసి చైర్మెన్ రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ : మండలంలోని అన్ని గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. మీర్ఖాన్ పేట గ్రామ పంచాయతీ వద్ద లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి రాకేష్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ శ్యామల గ్రామ నాయకుల ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కారంగుల సీమం, మాజీ ఉపసర్పంచ్ శివరాం పల్లి రాజు, మాజీ ఎంపీటీసీ ప్రస్తుత డీలర్ కారంగుల మాణిక్యం, బేగారి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల పరిధిలోని కొడకంచిలో స్థానిక నాయకులు యువకులతో కలిసి గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వడ్డే కృష్ణ నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శివరాజ్, శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ అభిలాష్ గౌడ్, స్థానిక యువ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి నివాళ్లర్పించారు.





















పారిశుద్ధ్య కార్మికులకు అవార్డుల అందజేత

మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

నవతెలంగాణ-తూప్రాన్



మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో 12 మంది పారిశుద్ధ్య కార్మికులకు జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రోత్సాహక అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 4 గంటల నుంచి మున్సిపాలిటీలో అన్ని వార్డులు, వీధులలో చలి, ఎండ, వానకు ఓర్చుకొని నిత్యం అన్ని వార్డులు, వీధులను శుభ్రం చేస్తూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ, మొక్కలను పెంపకంలో కీలకంగా వ్యవహరిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, రవీంద్ర గుప్తా, నారాయణ గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, మధు, మున్సిపల్ సిబ్బంది జ్యోస్న, వినోద్, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో బస్టాండు ఏర్పాటు

దాత బలవంత్ రెడ్డి ఆర్థిక సాయంతో నిర్మిస్తున్న బస్టాండ్..

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని బండపోతుగల్ గ్రామంలో బస్టాండు నిర్మాణం కొరకు తన సొంత నిధులు కేటాయిస్తానని బస్టాండు నిర్మాణ కొరకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని అయిల్ రెడ్డిగారి బలవంత్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు బస్టాండు నిర్మాణం కొరకు పనులను వేగవంతం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, సత్యనారాయణ, బాలు,మధు, రాము, అంజి, కాజా, తదితరులు పాల్గొన్నారు

అహింస పద్ధతిలో స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడు గాంధీ

మెదక్ అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



అహింసా పద్ధతిలో మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుడు, ఈ దేశం గర్వించదగ్గ వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ హాలులో జాతిపిత మహాత్మా గాంధీ 155 జయంతిని పురస్కరించుకొని సంబంధిత శాఖల అధికారులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్యాగ్రహం,అహింసా పద్ధతులు ద్వారా దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహనీయుడన్నారు. భారతదేశం విభిన్న వైవిధ్యం కలిగిన దేశంగా అనేక జాతులు మతాలు కులాలు సంస్కృతుల సమ్మేళనంతో ఉన్నా కూడా అందర్నీ ఒకే తాటిపైకి తెచ్చిన వ్యక్తి అన్నారు. ఆయన రచించిన పుస్తకాలు చదవడం ఉపన్యాసాలు వినడం ద్వారా స్ఫూర్తిని పొందవచ్చన్నారు. దేశం సుభిక్షంగా ఉండటానికి కారణం ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, సంబంధిత ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస మార్గాలతో తరిమికొట్టాడు

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



భారత స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస మార్గాలతో తరిమికొట్టారని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య మానవునిగా పుట్టిన మహాత్మ గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికిందన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తికి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని, అయినా వాటన్నింటినీ అధిగమించి మహాశక్తిలా మారాడన్నారు. దేశం గర్వించదగిన మహనీయులలో మహాత్మా గాంధీ ఒకరన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.శైలేందర్, ఎఆర్ ఎస్.ఐ మహిపాల్ పాటు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

నవతెలంగాణ-చేగుంట



లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ బృందం బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన లాల్ బహదూర్ శాస్త్రి దేశ రెండవ ప్రధానమంత్రిగా, సేవలందిచారని తెలిపారు. "జై జవాన్ జై కిసాన్" నినాదంతో యుద్ధ సమయంలో యువతకు ముందుండి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మణ్, వరాల నరసింహులు, గందె పాండు, జగన్ లాల్, గర్దాస్ మనోహర్ రావు, రావుల వెంకటేష్, కొంతాలపల్లి పెంట గౌడ్, కర్రె సిద్దిరాములు, తీగుళ్ల స్వామి, కిషన్, మధుసూదన్ రెడ్డి, సమియోద్దీన్,దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని బాటలో యువత నడవాలి

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

నవ తెలంగాణ-మెదక్ టౌన్



స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ పాత్ర మరువలేనిదని, గాంధీ బాటలో నేటి యువతరం నడవాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకోని పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో బుధవారం మహాత్మా గాంధీ విగ్రహానికి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధ్యమంలో గాంధీ పాత్ర మరువరానిదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..



బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చారని తెలిపారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కార్యదర్శి కృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, నాయకులు లింగ రెడ్డి, శంకర్, మోహన్ రాథోడ్, ఇస్మాయిల్, కిరణ్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-మనోహరాబాద్



మనోహరాబాద్ మండలంలో బుధవారం తెలంగాణ సాంస్కృతికి అద్దంపట్టే పూల పండగ బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలను ఒక దగ్గర చేర్చి బతుకమ్మను తయారుచేసి గ్రామంలోని ప్రధాన వీధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలంతా ఒకచోటి చేరి పాటలు పాడారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామ బీజేపీ అధ్యక్షులు చాపల విజయ్ ముదిరాజ్ గ్రామంలోని దాదాపు 1000 మంది ఆడపడుచులకు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోళలు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున మహిళలు కోళలతో కోలాటాలాడుతూ ఆనందంగా బతుకమ్మ పండుగను ప్రారంభించారు. అనంతరం గ్రామ పెద్ద చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

పకడ్బందీగా డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ-హవేలి ఘనపూర్



మెదక్ జిల్లాలో డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని, తహశీల్దార్‌లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, మున్సిపాలిటీ వార్డ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడంలో భాగంగా జిల్లాలోని సంబంధిత ఆర్డీవోలు, తహశీల్దార్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మున్సిపాలిటీ వార్డు అధికారులకు డిజిటల్ ఫ్యామిలీ కార్డుసర్వే నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీ ఉదయం నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎలాంటి లోపాలు లేకుండా డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను 3వ తేది ఉదయం 10 గంటల నుంచి సర్వే ప్రక్రియ మొదలు కావాలన్నారు. ముందుగా గ్రామాలలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. తద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ వారి వారి కుటుంబ సభ్యులకు తెలియపరచుకుని ఆధారాలతో సిద్ధంగా ఉంటారని, సర్వే నిర్వహణ సులభతరం అవుతుందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ పరిశీలన మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా దాసరి హరిచందనను ప్రభుత్వ నియమించిందని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో ఏఏ అంశాలను పొందుపరచాలన్న వివరాలను నివేదిక రూపంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. అక్టోబరు మూడో తేదీ నుంచి ఏడో తేదీ వరకు అయిదు రోజుల పాటు నిర్వహించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులు చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని తెలిపారు. ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వాహణలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, నరసాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ ,సంబంధిత మెదక్ జిల్లా మండల తహశీల్దార్‌లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బూరుగుపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-హవేలి ఘనపూర్



మెదక్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు బూరుగుపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం బూరుగుపల్లి, గాజిరెడ్డిపల్లి గ్రామాలలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మెదక్ జిల్లాను ముందంజలో ఉంచుతానని, గ్రామాలకు అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలో అభివృద్ధి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవరు అధైర్య పడద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హాఫీస్‌ఉద్దీన్, పరశురామ్ గౌడ్, లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ మాజీ సర్పంచులు సుభాష్ మహేందర్ రెడ్డి, మెదక్ మాజీ వైస్ ఎంపీపీ శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజుల సిద్ధ గౌడ్, వెంకట్ రాములు, డాక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

సోమన్నగారి లక్ష్మీ యాదిలో బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ పాటను ఆవిష్కరించిన రచన, రవీందర్ రెడ్డిలు

నవతెలంగాణ-కౌల్దారం



దివంగత మహానేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కీ.శే సోమన్నగారి లక్ష్మీ జ్ఞాపకార్థం ఆమె కూతురు సోమన్నగారి రచన, రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బతుకమ్మ రథాన్ని, పాటను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమన్నగారి రచన మాట్లాడారు. లక్ష్మక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి, కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. ప్రజా సేవలో నర్సాపూర్ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. పదవులు ఆశించకుండా పార్టీ కోసం పనిచేసిన లక్ష్మక్క కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఎంతో కాలంగా రాజకీయంగా ఎన్నో అష్ట కష్టాలు పడి ఎలాంటి పదవులు ఆశించకుండా ఆర్థికంగా ఆరోగ్యంగా చితికి పోయినప్పటికీ లక్ష్మక్క సేవలో ముందుండి మరిన్ని సేవాభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నాయకులు మోహినోద్దీన్, వెంకట్ రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి మర్రెళ్లి అనిల్, బండి మల్లేశం, సిద్దయ్య, భూమయ్య, శేఖర్, శివ, అంతయ్య, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవలో పాలిటెక్నిక్ విద్యార్థులు

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండల కేంద్రంలోని సీఎంఆర్ కాలనీలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛతాహి సేవతోపాటు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ చక్రవర్తి తెలిపారు. క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛతా హి సేవా ప్రచారాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రచారం గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూనే సమీపంలోని నివాస ప్రాంతంలో సుమారు 7 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పారవేశారు. సేకరించిన చెత్తను పంచాయతీ కార్మికులకు అందజేశారు. కళాశాల ఆవరణలో ప్రస్తుతం ఉన్న నీటికుంటను శుభ్రపరిచే పనులను కూడా చేపట్టారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు 'మై భారత్' లోగో ఉన్న క్యాప్‌లు, నోట్‌బుక్‌లు, పెన్నులను కళాశాల ప్రిన్సిపల్ చక్రవర్తి పంపిణీ చేశారు. చురుకుగా పాల్గొన్నందుకు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చక్రవర్తి మాట్లాడుతూ ఈ ఏడాదిలో ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలను చేపట్టేందుకు ఈ కళాశాల ద్వారా స్థానిక గ్రామాన్ని దత్తత తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, శ్రీ కె.చక్రవర్తి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎస్.శ్రీనికేతన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దు

- ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- డీసీఎం వర్కర్స్ యూనియన్ సమావేశంలో

సీఐ ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను నడపొద్దని, కచ్చితంగా డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పటాన్‌చెరు సీఐ ప్రవీణ్‌రెడ్డి సూచించారు. పటాన్‌చెరు డీసీఎం వర్కర్స్ యూనియన్(సీఐటీయూ)అధ్వర్యంలో బుధవారం జరిగిన పట్టణ డీసీఎం డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు మద్యం తాగి మరియు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనేకమంది జీవితాలు కోల్పోతున్నారని, అలాగే అనేక కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నాయన్నారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను తప్పకుండా పాటించాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపొద్దన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య మాట్లాడుతూ.. ట్రాన్స్‌పోర్టు కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు లేకపోవడం ద్వారా ప్రమాదాలు జరిగిన రవాణా రంగ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈఎస్ఐ,పిఎఫ్, పెన్షన్, ప్రమాద బీమా వంటివి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. దేశ ఉత్పత్తిలో రవాణా రంగం చాలా కీలకమైందని, డీసీఎంలకు స్థలాల సమస్య లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు డీసీఎం డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ కృష్ణలు మాట్లాడుతూ.. ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, సంఘం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సందర్భంగా యూనియన్ గుర్తింపు కార్డులను డ్రైవర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆసిఫ్, మరియు డిసిఎం యూనియన్ నాయకులు ఋషి, అతిక్, జనార్ధన్ రెడ్డి తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

అంతకుముందు యూనియన్ జెండాను సీఐటీయూ సీనియర్ నాయకులు ఎండి వాజిద్ అలీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక వర్గానికి ఐక్యతే మహాబలమని, కార్మికులందరూ సంఘటితంగా ఉంటేనే ఏదైనా సాధించుకోవచ్చన్నారు.

నేటి నుంచి కేతకిలో దేవి శరన్నవరాత్రులు

- కొరవడిన శరన్నవరాత్రుల ప్రచారం
- ఉత్సవాలపై భక్తుల అసహనం

నవతెలంగాణ-ఝరాసంగం



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి 12వ తేదీ వరకు దుర్గాదేవి శరన్నవరాత్రులు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ముందుగా గర్భగుడిలోని స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించనున్నట్లు చెప్పారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో ప్రతిష్టించిన దుర్గాదేవి ఉత్సవ విగ్రహానికి ఒక్కో రోజు ఒక్కో వర్ణంతో అలంకరించి పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా మండల పరిదిలోని ఎల్గోయి, కుప్పా నగర్, మాచ్నూర్, బర్దిపూర్, క్రిష్ణాపూర్ తదితర గ్రామాలలో దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించి తొమ్మిది రోజులపాటు యువకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

కేతకిలో దేవి ఉత్సవాలపై కొరవడిన ప్రచారం..

సంగారెడ్డి జిల్లాలోనే ప్రఖ్యాత టూరిజం స్పాట్ గా శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం ప్రత్యేక గుర్తింపు పొందింది. ఆలయ ంలో ప్రతి సంవత్సరం నిర్వహించే దుర్గదేవి శరన్నవరాత్రులకు మూడ్రోజుల ముందు కరపత్రాలను అందించి సమాచారం ఇచ్చేవారని ఈ సంవత్సరం సమాచారం ఇవ్వకపోవడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఆలయంలో నవరాత్రుల ప్రచారం కొరబడిందని భక్తులు, గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఆలయానికి ప్రత్యేక కార్యని ర్వహణ అధికారి లేకపోవడమేనని, ఉన్న ఒక్క ఇన్చార్జీ ఈవో కూడా అమావాస్యకు తప్ప ఆలయం వైపు కన్నెత్తి చూడడం లేదని భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక నిర్వహణ భారం అంతా ఆలయంలో ఉన్న కొద్దిమంది కిందిస్థాయి ఉద్యోగులపై వదిలేయడంతో 'తాము చేసిందే పని.. చెప్పిందే వేదం' అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై ఆలయ ఈవోకు వివరణ కోరగా 'ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఉన్నాయో లేవో నాకు కూడ తెలియదు' అంటూ విడ్డూరంగా సమాధానం ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేసింది.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

















నవతెలంగాణ-వెల్దుర్తి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాలను ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు తో కలిసి గ్రామ పెద్దలు ఉమ్మడిగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ సెక్రెటరీల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభల్లో గ్రామాభివృద్ధి కోసం తీసుకోవలసిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై పలు తీర్మానాలు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను పంచాయతీ ఈవో బలరాం రెడ్డి ఆయా గ్రామాల్లో పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో గ్రామసభల్లో పలు తీర్మానాలు చేశారు. గ్రామాభివృద్ధి కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తాజా మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం మాజీ మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ప్రజాసేవ నాయకులు అయితే పరంజ్యోతిలు మెదక్ రోడ్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, యువత సంద్రు గు శ్రీకాంత్, నాయకులు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ బృందం, వివిధ సంఘాలు కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ చేసిన సేవలు, ఉద్యమంలో పాల్గొన్న పలు అంశాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహేష్ , కట్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు చల్ల లక్ష్మణ్, మనోహర్ రావు, ప్రధానోపాధ్యాయులు సిద్ధ రాములు , వెంకటేష్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి గ్రామ యువకులు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశానికి స్వాతంత్రాన్ని సంపాదించి అందించిన గాంధీజీ జయంతి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారుతి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కొమ్మట బాబు, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, చర్మేటి సరేందర్, చర్మేటి ప్రసాద్, మావురం రాజు, రంజిత్ గౌడ్, నాయిని లక్ష్మణ్, సాకలి బాబు, శివ, మావురం రిచ్, గరుగుల సుధాకర్, చీకోటి వెంకటేష్, సామల మహేష్, రమేష్ నగేష్ ,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలి ఘనపూర్

భారత స్వాతంత్ర పోరాట యోధులు, జాతిపిత గాంధీజీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ శాంతి అహింస పద్ధతిలో స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రమేష్, సిబ్బంది ఉమామహేశ్వర్,మహేష్ చంద్ర, సంతోష్, ప్రణయ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌల్దారం

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వివిధ కార్యాలయాల్లో అధికారులు, యువజన సంఘాల నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మండల నాయకుడు అంచనూరి రాజేష్ మాట్లాడుతూ అహింసా సిద్ధాంతాలతో ఆంగ్లేయులతో పోరాడి దేశానికి స్వాతంత్రం కల్పించిన మహనీయుడని కీర్తించారు. రాబోవు తరాలకు గాంధీ గారి ఆశయాలు ప్రామాణికం కావాలని, ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు అందించాల్సిన కర్తవ్యం అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రుక్మొద్దీన్, ఎమ్.ఎస్.ఎస్.ఓ నాయకుడు చందూ యాదవ్, దొంతి స్వామి, సిద్దు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

జాతి పిత మహాత్మా గాంధీ జయంతి, దుబ్బాక దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయ ఆవరణలో కీ.శే. రామలింగారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం ను ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. దివంగత దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, అలుపెరుగని ప్రజా నాయకుడని, ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సైతం చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్దు, ఆంజనేయులు, నీలం యాదగిరి, దండు బోదయ్య, స్వామి, నర్సింలు, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

నవ తెలంగాణ-తూప్రాన్

పట్టణంలోని పాత గాంధీ విగ్రహం ఉన్న స్థలంలోని మహాత్మా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ బుధవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్య పోరాటంలో కీలకమైన పోరాటం చేశారన్నారు. గాంధీజీ చేసిన క్విట్ ఇండియా ఉద్యమంలో వారి పాత్రను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ ,కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, నారాయణ గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, మామిడి వెంకటేష్, రవీంద్ర గుప్తా, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, మధు ,వినోద్, ఇర్ఫాన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
గురువారం | 03 అక్టోబర్ 2024 | www.navatelangana.com

గ్రామీణ ప్రజల పని కోసం ఉపాధి హామీ



నవతెలంగాణ-మర్కుక్

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు పని కల్పించేందుకు గాను మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశ పెట్టారని మర్కుక్ తహసీల్దారు, చేబర్తి గ్రామ ప్రత్యేక అధికారి అరిఫా అన్నారు. మండలంలోని చేబర్తి గ్రామంలో ఉపాది హామీ పథక ప్రత్యేక గ్రామ సభను బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఉపాధి పథకం ద్వారా 266 రకాల పనులున్నాయన్నారు. దేశానికి పల్లెలే పట్టు కోమ్మలని, పల్లెలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆశోక్, ఉపసర్పంచ్ స్వామి,కార్యదర్శి సిద్దేశ్వర్, నాయకులు గ్యార మల్లేశం, ర్యాకం యాదగిరి, సంజీవులు, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, రాణి, ఉపాది హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లలిత, గ్రామస్థులు, తదితరులున్నారు.

నవోదయలో ప్రవేశాల పరీక్షలకై దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వర్గల్

మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ ,11వ, తరగతుల్లో ప్రవేశాలకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అర్హులైన విద్యార్థులు ఈనెల 30 తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2024 - 2025 విద్యాసంవత్సరం లో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదవాలని, 8 తరగతి విద్యార్థులు 2010 మే 01 నుంచి 2012 జులై 31, 10 విద్యార్థులు 2008 జూన్ 01 నుంచి 2010 జులై 31 తేదీల మధ్యలో జన్మించి ఉండాలి. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉచితంగా ఆన్‌లైన్ ద్వార దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రవేశ పరీక్ష 2025 ఫిబ్రవరి 08 రోజున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.


ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో 26వ కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ గ్రామ అధ్యక్షులు పోసాన్ పల్లి మురళి కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల వివక్షత అంటరానితనం చూపరాదని, ఆత్మగౌరవం సమానత్వం కులా నిర్మూలన లక్ష్యంగా కేవీపీఎస్ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు గుండ్రు శ్రీకాంత్, కేవీపీఎస్ నాయకులు జీ.రాజు, పి.నవీన్, పి.వెంకట్, పి.కర్నాకర్, జీ.స్వామి, పి.సాయి, జీ.ప్రభు, పి.స్వామి ,పి.నవీన్ ,పి.విష్ణు, పి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవలో భాగంగా శ్రమదానం



నవతెలంగాణ-సిద్దిపేట

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలోని చివరి రోజు గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో శ్రమదానం కార్యక్రమంలో చీపురు పట్టి రోడ్లను బల్దియా అధ్యక్షురాలు కడవేరుగు మంజుల రాజనర్సు, కౌన్సిలర్లు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే, ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పట్టణ ప్రజలు తప్పకుండా చెత్తను మూడు రకాలుగా వేరు చేసి, కేవలం మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందిచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, పట్టణ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల కష్టాల్లో అండగా రామలింగా రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

దుబ్బాక నియోజకవర్గం దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి నిరంతరం పేద ప్రజల కష్ట సుఖాలలో అండగా నిలిచేవాడిని నియోజకవర్గంలో ఆయన అందించిన సేవలు మరువలేనివని దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రామలింగారెడ్డి జయంతి సందర్భంగా రోగులకు బ్రెడ్, పండ్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామలింగారెడ్డి జీవితం మొత్తం నిరుపేదల కోసమే జీవించారని, ఆయన రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే పదవి చేసిన పెత్తందారుల వైపు కాకుండా పేద ప్రజల వైపే ఉండి బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా ఎదగాలని కోరుకునే వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ వేమ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మల్లేశం, నాయకులు శ్యామల కుమార్, మధుసూదన్ రెడ్డి, భాస్కర్, స్వామి, దాసరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, ఎంపీలపై అసభ్య ప్రచారం చేసే వారిని శిక్షించాలి



నవతెలంగాణ- రాయపోల్

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖల పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా అసత్య ప్రచారాలు చేసే వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని మెదక్ పార్లమెంట్ బీజేపీ ఎస్సీ మోర్చా ఇన్చార్జి మంకిడి స్వామి అన్నారు. రాయపోల్ మండలం బేగంపేటలో బుధవారం ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో సోదరా భావంతో చేనేత నూలుపోగు దండను ఎంపీ రఘునందన్ రావు మంత్రి కొండా సురేఖ మెడలో వేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ ఫోటోను సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లు ఖండించకపోవడం బాధాకరం. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు తీగల చంద్రం, వంజరి సంతోష్ కుమార్, దాచేపల్లి శంకర్, కుతాడి యాదగిరి, తిగుళ్ళ స్వామి, ఆంజనేయులు, తిప్పని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సాధన లక్ష్యంతో సాగుతున్న యువత.



నవతెలంగాణ గజ్వేల్

ఉద్యోగ సాధన లక్ష్యంతో యువత ముందుకు సాగుతుందని గజ్వేల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చంద నరసింహులు అన్నారు. పట్టణంకు చెందిన ఎంబీబీఎస్ చార్టెడ్ అకౌంటెంట్ సీఏ సాధించిన పూదరి శ్రీనిత్ (చోటు), నీటి పరీక్ష ఎంబీబీఎస్‌లో రాష్ట్రస్థాయిలో 1151 ర్యాంక్ సాధించి సంగారెడ్డి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు పొందిన సిరినేని ప్రదీప్తిలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మున్నూరు కాపు యువత ప్రతిభ కనబరిచిన కాపు సంఘానికి గర్వకారణం తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. మున్నూరు కాపు బిడ్డలు ఉన్నంత స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు సంఘం నాయకులు కౌన్సిలర్ అల్వాల బాలేష్, నాయకులు శ్రీనివాస్, ఎల్లయ్య, డాక్టర్ నరేష్ బాబు, బండ్ల స్వామి, నర్సింలు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషి తోనే గ్రామాభివృద్ధి



నవతెలంగాణ-నంగునూరు

పార్టీలకతీతంగా సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రత్యేక అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పిలుపు నిచ్చారు. బుధవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గ్రామ ప్రత్యేక అధికారులు అధ్యక్షత వహించారు. మాజీ పాలక వర్గ సభ్యులు, ప్రజలు గ్రామాభివృద్ధికి సలహాలు సూచనలు చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ భాగస్వామ్య ప్రణాళిక లో భాగంగా గ్రామాల్లో చేపట్టే పనులపై సమీక్షించారు. పదవి కాలం పూర్తై నెలలు గడుస్తున్నా చేసిన పనులకు బిల్లులు రావడం లేదని మాజీ ప్రజాప్రతినిధులు ఏకరవు పెట్టారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుడి గంటను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని శ్రీ గుంటి మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు 11 కిలోల గుడిగంట ఎత్తుకెళ్లారని గ్రామస్తులు తెలిపారు. ఆలయ సేవకుడు మల్యాల సిద్ధయ్య బుధవారం ఉదయం వచ్చి చూసేసరికి గుడి గంట కనిపించకపోయేసరికి కుల పెద్దలకి సమాచారం ఇచ్చారు.ఇట్టి సమాచారాన్ని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తెలిపారు. మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మెన్ మల్యాల నర్సింహులు, యాదవ కుల సంఘం పెద్దలు, సభ్యులు చట్టబోయిన లింగం, చట్టబోయిన కనకయ్య పుట్ట శ్రీదాస్, మల్యాల మల్లయ్య, బాబు, మహేందర్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

ముండ్ల పొదలతో ముప్పు తిప్పలు..!

- రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు
- ప్రయాణికులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు





నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి నుంచి మండల కేంద్రమైన మర్కుక్ వరకు గల బీటీ రోడ్డుకు ఇరువైపులా ముళ్ల చెట్లు ,పొదలు ఏపుగా పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ బీటీ రోడ్లన్ని కేవలం 24 ఫీట్ల వెడల్పు మాత్రమే ఉండగా ఇరువైపులా సైడ్ బర్మ్ వరకు రకరకాల పొదలు, ముళ్ల చెట్లు ఏపుగా పెరిగిపోయాయి. బీటీ రోడ్డు వరకు సర్కారీ తుమ్మ తదితర పనికిరాని చెట్లు ఏపుగా పెరిగి వాలిపోవడంతో వాహనదారులకు తగిలి గీసుకుపోతున్నాయి. దీనికి తోడు ఈ రోడ్లకు అడుగ డుగునా మూలమలుపు ఉండటంతో ఎదురెదురుగా వస్తున్న వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్లపై రాత్రి సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలువ కార్లు మూల మలుపుల వద్ద వాహనదారులు ప్రమాదానికి గురై గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ఇటీవల శివారులో రోడ్డు ప్రమాదం జరిగి ఇద్దరూ వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.

తీవ్ర ఇబ్బందులు..

ప్రస్తుతం పెరిగిన పొదలు, చెట్లతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాగా చేబర్తిలో కల్వర్టు ధ్వంసమై గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ప్రజలు తీవ్ర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మర్కుక్ మండల కేంద్రానికి పలు గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఇప్పటకైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకొని ఈ రోడ్లకు ఇరువైపులా పెరిగిన పొదలు, చెట్లను తొలగించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆయ గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

వర్గల్ భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-వర్గల్

ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేస్తానని సిద్దిపేట్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి హామీ ఇచ్చారు. భూ నిర్వాసితులు గత పది రోజులుగా టీజీఐఐసీ లో ఆందోళన నిర్వహిస్తున్న వారి వద్దకు వచ్చి వారితో మాట్లాడుతూ... గత కేసీఆర్ ప్రభుత్వం వర్గల్ మండల కేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల నిర్మాణానికి రైతుల వద్ద నుంచి సుమారు 770 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కొని ఎకరాకు 10 లక్షల పరిహారాన్ని తూతూ మంత్రంగా అందించి కోట్ల విలువైన భూములను టీజీఐఐసి కి అప్పగించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వలో నాయకులు అధికారులతో కుమ్మక్కై బలవంతంగా రైతులను భయభ్రంతులకు గురిచేసి సంతకాలు సేకరించి భూముల ను లాక్కున్నారన్నారు. రైతులకు అందించిన పరిహారం లోఅవకతవకలు జరిగినట్లు దృష్టికి వచ్చిందని దాన్ని సరిచేసే విధంగా ప్రయత్నాలు చేస్తామన్నారు. పరిహారం తో పాటు ప్లాట్లు సమగ్ర సర్వేలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని తెలిపారు. రైతులు న్యాయప రమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కుల దురాచారాన్ని అరికట్టాలి



నవతెలంగాణ-మర్కుక్

కుల దురాచారాన్ని అరికట్టాలని కేవీపీఎస్ మండల అధ్యక్షులు పొట్టొల్ల దాసు అన్నారు. మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో 26వ కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాకేవీపీఎస్ నాయకులు ఆవుల కాడి పరుశురాం జెండా ఆవిష్కరించారు. అనంతరం దాసు, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజ్ మాట్లాడుతూ.. కుల వివక్షత అరికట్టాలని స్వాతంత్రం వచ్చి 73 ఏండ్లు గడుస్తున్న ఈ కులవేక్షిత, అంటరానితనం ఇంకా పూర్తిస్థాయిలో నిర్మూలన జరగలేదన్నారు. ఇటీవలే మండల పరిధిలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మనుషులంతా సమానమే భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ సమానత్వం హక్కు ఉందని కుల వివక్షత చూపరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, ఎంపీటీసీ తుమ్మ ధనలక్ష్మి కృష్ణ, బాంకురు పరుశరాములు, గీసు మల్లేశం ఉషిగారీ పరశురాములు , సంగ నవీన్, తొందరూ పరుశరాములు, ఎడమ వెంకటేశం, మొండి రమేష్, పొన్నోజి శేఖర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మొండి స్వామి తదితరులున్నారు.

హరీశ్ రావు, కేటీఆర్‌లను విమర్శిస్తే సహించబోం

- మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

మైనంపల్లి.. హరీశ్‌రావు, కేటీఆర్‌లను విమర్శిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దోమల కొమురయ్యలు హెచ్చరించారు. మల్లన్న సాగర్ గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రుణమాఫీ విషయమై రైతుల, మూసీ బాధితుల పక్షాన హరీశ్‌రావు పోరాటం చేస్తుంటే, మైనంపల్లి రేవంత్ రెడ్డి మెహర్బాని కోసం ఏజెంట్‌గా పనిచేస్తున్నాడని విమర్శించారు. మల్లన్న సాగర్ బాధితుల గురుంచి మైనంపల్లి మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించి నట్లే ఉందన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో తుక్కాపూర్, తొగుట తదితర గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు, కేటీఆర్‌లపై అనుచితంగా, రెచ్చగొట్టే విధంగా మాట్లాడటంతో పాటు హత్య చేస్తామని మాట్లాడిన మైనంపల్లి పై చర్యలు తీసుకోవాలని తొగుట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశా మన్నారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ లు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు సుభాష్ గౌడ్, భైరగౌడ్, ఎల్లం, అనిల్, మహేష్, భాస్కర్ గౌడ్, పాల్గొన్నారు.

జీరో ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలి

- పొలిటికల్ టూరిస్ట్ మైనంపల్లి చొరవ తీసుకోవాలి
- సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం



నవతెలంగాణ - సిద్దిపేట

పైసా పైసా కూడబెట్టి తెలుసో తెలియకో స్థలాలు కొనుక్కున్న ప్రజలకు ల్యాండ్ రెగ్యులరేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం జీరో ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పాల సాయిరాం డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీమ్ ను ఉద్దేశించి దొంగల ముఠా నాయకుడు రేవంత్ రెడ్డి, మంత్రులుగా కొనసాగుతున్న సీతక్క, బట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఎల్ఆర్ఎస్ ను మనీ రిటర్నింగ్ స్కీమ్ గా మార్చారని గతంలో మాట్లాడారని గుర్తు చేశారు. ప్రభుత్వంలో లేనప్పుడు ఎల్ఆర్ఎస్ ను దోచుకొని దాచుకోవడానికేనని వ్యాఖ్యలు చేసిన మీరు, నేడు అధికారంలోకి రాగానే అదే ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను తెరపైకి తీసుకువచ్చారని చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను ఇంతవరకు అమలు చేయలేదని చెప్పారు. గజానికి ఒక ధర నిర్ణయించి ప్రజల నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసి ఖజన నింపుకోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేట మున్సిపాలిటీలో 30 వేలు, సూడా పరిధిలో 24 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. పొలిటికల్ టూరిస్టులాగా వస్తున్న మైనంపల్లి వాటన్నింటిని ఎలాంటి రుసుము లేకుండా జీరో ఎల్ఆర్ఎస్ వర్తింప చేయించాలని డిమాండ్ చేశారు. జీరో ఎల్ఆర్ఎస్ అమలు చేయకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని చెప్పారు. ఈ కార్యమంలో నాయకులు గుండు భూపేశ్, నందిని శ్రీనివాస్, అతీక్ అహ్మద్, పయ్యావుల శ్యామ్ యాదవ్, బండి శ్రీకాంత్, పెరిక నాగరాజు, సయ్యద్, గుజ్జ రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అక్కెం శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- బీఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

హమాలీ కార్మికుడు అక్కెం శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బొంగు రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన అక్కెం శ్రీనివాస్ అనే హమాలీ కార్మికుడు ఇటీవల అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న రాజేందర్ రెడ్డి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు.

పత్తి కొనుగోలు కు సిద్ధం



నవతెలంగాణ-గజ్వేల్

పత్తి కొనుగోలుకు సన్నాహాలు మొదలయ్యాయి. సిద్దిపేట జిల్లాలో సీసీఐ టెండర్లలో జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు పాల్గొనడంతో కొనుగోలు కేంద్రాలుగా గుర్తించారు. జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులు సీసీఐ కేంద్రాలుగా మారనున్నాయి. సీసీఐ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అధికారులు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలోఈసారి పత్తి 1.04లక్షల ఎకరాల్లో సాగు చేస్తే. గతంతో పోలిస్తే ఈసారి పత్తి పంటకు తీవ్ర నష్టం జరిగిం ది. సుమారు జిల్లా వ్యాప్తంగా 9లక్షల క్వింటాళ్లకుపైగా దిగు బడులు రావచ్చని మార్కెటింగ్ శాఖ అంచనా. గత ఏడాది పత్తికి మద్దతు ధర రూ.6620-7020 ఉండగా.. ఈసారి రూ.7121-7521కు పెంచారు. పింజా పెద్దగా ఉండే పత్తికి గరిష్టంగా, మధ్యస్తంగా పత్తికి కనిష్టంగా ధర చెల్లించే అవకాశం ఉంది. ఈ అంశంలో జిన్నింగ్ మిల్లులకు, సీసీఐకి మధ్య ఏకాభిప్రాయం కుదరటం. జిన్నింగ్ మిల్లులకు ఇన్సెంటీవ్లను ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ఆంగీకరించడంతో టెండర్ల ప్రక్రియ సాగుతోంది. సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోళ్లకు ఈసారి జిన్నింగ్ మిల్లుల నోటిపై ప్రక్రి యను ప్రారంభించారు.

జిల్లా వ్యాప్తంగా 24 జిన్నింగ్ మిల్లులు.

జిల్లావ్యాప్తంగా 24 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. కొన్నేళ్లుగా వీటినే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిపై చేస్తున్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన పత్తిని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు క్వింటాలుకు సీసీఐ ప్రమాణాల ప్రకారం సుమారు 30-34కిలోల కుపైగా దూదిని, మరో60- 65కిలోల వరకు గింజలను వేరు చేసి ఇస్తారు. మిగితాది ప్రాసెస్ కింద తీసుకుంటారు. అంతేకాకుండా దూదిని బేళ్లుగా (ఒక బేళ్ 165-175కిలోల వరకు ఉంటుంది) తయారుచేసి ఇచ్చినందుకు సీసీఐ ఒక బేళ కు రూ.1200కుపైగా జిన్నింగ్ ఛార్జి పేరిట మిల్లుల యాజమాన్యాలకు ఇస్తుంది. ఇదిలా ఉండగా జిన్నింగ్ మిల్లుల విషయంలో అధికారులు వేగవంతం చేస్తున్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్, యూత్ క్లబ్, మహిళ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ వద్ద మహాత్మా విగ్రహానికి పూలమాలలు వేసి, గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు మల్టిపుల్ గంప శ్రీనివాస్ మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మాగాంధీ సత్యాగ్రహాలతో, అహింస వాదంతో మన దేశానికి స్వతంత్రం తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిసి గంప కృష్ణమూర్తి, రీజియన్ చైర్మెన్ మంకాల శ్రీనివాస్, చింతా రాజేంద్రప్రసాద్, పుల్లూరి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షురాలు సోమ వనజ, అధ్యక్షురాలు చక్కిలం రవి, పాల్గొన్నారు.

క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

గాంధీ జయంతి పురస్కరించుకొని క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంధిచౌక్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లింగ శ్రీనివాస్, కోశాధికారి వెల్దండ మహిపాల్ రెడ్డి, తాళ్ళ శ్రీనివాస్, మద్దుల రవీందర్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, రేకులపల్లి లింగారెడ్డి పాల్గొన్నారు.

పీఎన్‌జీఓ ఆధ్వర్యంలో

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పోతుల సత్యనారాయణ, కృష్ణమూర్తి, వినయ సుకుమారి, నగేష్, సాయిరాం, రామ్మోహన్, సత్యనారాయణ, రాజు, మల్లేశం, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలను ఆచరిద్దాం

ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి....

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ఆదరాసుపల్లి శశిధర్‌లతో కలిసి ఎమ్మెల్సీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అఖండ భారతావనికి అహింసా మార్గం ద్వారా స్వాతంత్రం సాధించి పెట్టిన మహోన్నత మానవతా శిఖరం మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ, ఆస లక్ష్మణ్, నర్రా భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, హనుమ రెడ్డి, అనిల్ కుమార్ , లక్ష్మీనారాయణనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా

- కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని, మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేటలో భవన నిర్మాణ కార్మికులతో బుధవారం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పక్క రాష్ట్ర కార్మికులను పిలిపించి, వారితో పని చేపించుకుంటూ పదేళ్ల నుంచి పొట్ట గొడుతున్నారని, మాకు పని కల్పించటం లేదని, కార్మికులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. పని లేక కుటుంబ పోషణ భారంగ మారిందని, పని లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, పని కల్పించే ఆదుకోమని కోరినట్లు తెలిపారు. హరీశ్‌రావు సిద్దిపేట ప్రజలతో, కార్మికులతో ఓట్లు ఎపించుకొని వారికి పని కల్పించ కుండా, పక్క రాష్ట్ర కార్మికుల కు పని కల్పించి, సిద్దిపేట కార్మికులను మోసం చేశారాని అన్నారు. వీరి సమస్య ను బిల్డింగ్ కాంటాక్ట్ వాళ్ళతో మాట్లాడి, పని కల్పించి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు, జిల్లా పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, నాయకులు రియాజుద్దీన్, బొమ్మల యాదగిరి, కాలీముద్దీన్, మార్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీతో పేదలకు లబ్ధి



నవతెలంగాణ-మద్దూరు

పేద ప్రజలకు ఉపాధి హామీ చట్టంతో లబ్ధి చేకూరుతుందని, దాంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడి జీవన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం సమగ్ర భాగస్వామ్య ప్రణాళిక గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జీవన్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఉపాధి హామీ చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీల పని దినాల పట్టే గ్రామ అభివృద్ధికి నిధులు వస్తాయని తెలిపారు. అధికారులు గ్రామాల్లో ఉన్న పనులను గుర్తించి పనులకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని కోరారు. ఈ సభలో ఉపాధి హామీకి సంబంధించిన ఒక్క అధికారి కూడా హాజరు కాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ముందు గ్రామంలో ఉన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లకు గ్రామస్తులు వివరించారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్యదర్శి తెలిపాడు. అదేవిధంగా మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ చట్టం పనుల ప్రణాళిక పై గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఏపీఎం బాబురావు, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి బూరుగు శంకర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ కేంద్రంలో కేవీపీఎస్ డివిజన్ కార్యాలయంలో కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జెండాను కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యంగా కెవిపిఎస్ పని చేస్తుందని, కులరహిత సమాజాన్ని నిర్మించా లని, కుల వివక్షత, అంటరానితనం పూర్తిగా అంతం చేయలని అన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించాలని, కుల రహిత సమాజాన్ని నిర్మించాలని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో గౌతోజి గూడ డిగ్రీ పీహెచ్డీ చేసిన పంచమి చంద్రంలో డప్పు కొట్టాలని వేధించడం సరికాదని అన్నారు. డప్పు కొట్టాలి చెప్పడంతో అతని గ్రామ బహిష్కరణ చేయడం కేవీపీఎస్ ఖండించింది అన్నారు. దోషులను శిక్షించాలని కోరారు. అలాగే శివారు వెంకటాపూర్ గ్రామంలో దళితులు బోనాలు చేస్తే మీరు అంటరానివారని బోనాలు తీయొద్దు అని చెప్పడం సరికాదు అన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునారవతం కాకుండా ప్రభుత్వ యంతాంగం ఎప్పటికప్పుడు గ్రామాలలో పౌర హక్కుల దినాలు నిర్వహించి ప్రజలను గ్రామస్తులను చైతన్యం చేయాలని కులరహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని కోరారు. కుల వివక్షత పాటించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ డివిజన్ నాయకులు బచ్చలి కుమార్, రాజు, వెంకట చారి, రంగారెడ్డి పాల్గొన్నారు

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

- సుమారు 150 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం



నవతెలంగాణ-బెజ్జంకి

వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో ఏసీపీ మధు అధ్వర్యంలో బుధవారం పోలీసులు భారీగా పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బోమ్మలరామారం గ్రామానికి చెందిన 9 మంది వ్యక్తులు కరీంనగర్ జిల్లాలోని అయా మండలాల్లో రేషన్ బియ్యాన్ని సేకరించి ఎలాంటి అనుమతుల్లేకుండా డీసీఎం,08 టాటా ఏస్ వాహనాల్లో అక్రమంగా తరలిస్తుండగా సుమారు 150 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నామని ఏసీపీ మధు తెలిపారు. కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

కొట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం కాలిన విషయంలో బుధవారం బీఆర్ఎస్ నాయకుల మధ్య చిచ్చు పుట్టింది. తెలంగాణ తల్లి కాల్చిన విషయంలో పోలీస్ స్టేషన్‌కి వెళ్లిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ గద్దల రమేష్, నాయకులు గాదర్ల నాగభూషణం మధ్య గొడవ జరిగింది. దీంతో గద్దల రమేష్ నాగభూషణంను చెప్పుతో కొట్టాడని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్ అకారణంగా నాపై దాడి చేశాడని, ఆపిన ఆగకుండా చెప్పుతో కొట్టాడని తెలియజేశాడు. ఆయన వల్ల నాకు ప్రాణభయం ఉందని అన్నారు. దీనిపై గద్దల రమేష్ ను నవతెలంగాణ సంప్రదించగా నన్ను కులం పేరుతో దూషించడం వల్లే ఆయనను తిట్టానని, నేను కొట్టలేదని తెలియజేశాడు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-నంగునూరు

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని నంగునూరు మండల తహసీల్దార్ జి.సరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంగునూరు మండలంలోని నాగరాజు పల్లి గ్రామంలో నేటి నుంచి ఈ నెల 8 వరకు సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు, సర్వే చేపట్టడంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ ఈ సర్వే చేపట్టేందుకు మూడు బృందాలు సీనియర్ అధికారి నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీఓలతో ఒక్కో బృందంలో ముగ్గురు టీం మెంబర్లు ఉంటారన్నారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఈ సర్వే నిర్వహణకు వచ్చిన బృందాలకు ప్రజలు వారి కుటుంబాలకు సంబంధించిన అన్ని వివరాలు అధికారులకు సమగ్రంగా అందజేయాలని చెప్పారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు.

యోగాసనం రాష్ట్ర స్థాయి పోటీలకు ఆరుగురు విద్యార్థులు

నవతెలంగాణ-చేర్యాల



యోగాసనం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం సిద్దిపేటలో ఆగస్టు 30న జరిగిన యోగాసనం స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి పోటీల్లో చేర్యాల మండలంలోని ఆకునూరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.అయిలయ్య బుధవారం తెలిపారు. ఎం.సాత్విక 8వ తరగతి, పి అవంతిక 7వ తరగతి, రిథమిక్ యోగ పేర్ సబ్ జూనియర్స్ విభాగం, సిహెచ్. భార్గవి 8వ తరగతి, జి.సంజన 8వ తరగతి, ట్రెడిషనల్ యోగ సబ్ జూనియర్స్ విభాగం, వి. శిరీష 10 వ తరగతి, ఆరిస్టిక్ యోగ జూనియర్స్ విభాగం, టి. దివ్యశ్రీ 7వ తరగతి, ఆరిస్టిక్ యోగ సింగిల్స్ సబ్ జూనియర్స్ విభాగాల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయిలయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సైదా,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎం.కవిత అభినందించారు. రాష్ట్ర స్థాయి యోగా పోటీలు ఈ నెల 3 నుంచి 5 వరకు సంగారెడ్డి లోని ముదిరాజ్ భవన్ లో జరుగుతున్నట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

కాంగ్రెస్‌లో ఉంటూ కాంగ్రెస్‌నే తిడతావా..?

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలను తిట్టిన చీటర్ చక్రధర్ గౌడ్‌ను వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, నాయకులు బొమ్మల యాదగిరి, మార్క సతీష్, ముధం లక్ష్మి కలీమొద్దీన్ అన్నారు. సిద్దిపేటలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకుడు అని అనుకునే నీవు అసలు సభ్యత్వం ఎవరు ఇచ్చారని అన్నారు. హరీశ్‌రావుకు ఎజెంట్ లాగా వ్యవహరిస్తున్న అసలైన నిజమైన కోవర్ట్ నీవు అని అన్నారు. 30ఏళ్ల నుంచి పార్టీని నమ్ముకొని అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం సరికాదని అన్నారు. పీసీసీకి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, అలకుంట మహేందర్, రియాజుద్దీన్, షాబుద్దీన్, గయాజుద్దీన్, సంతోష, వహబ్, జనార్ధన్, రాజిరెడ్డి, కవిత, వనజ, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారుడి పట్టివేత

- సుమారు 14 లీటర్ల గుడుంబా స్వాధీనం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో పౌల్ట్రీ ఫాం యందు కాపాలదారుడిగా పని చేస్తున్న నారాయణ(52)చల్మెడ ఫీడ్స్ యందు పని చేస్తున్న కూలీలకు గుడుంబా విక్రయిస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు విక్రయదారుడిని పట్టుకుని సుమారు 14 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ క్రిష్ణ రెడ్డి బుధవారం తెలిపారు. గుడుంబా విక్రయదారుడిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ- రాయపోల్

రాయపోల్, దౌల్తాబాద్ మండలాల వ్యాప్తంగా 132 కేవీ దౌల్తాబాద్ సబ్‌స్టేషన్ నిర్వహణలో భాగంగా గురువారం ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ తుక్కాపూర్ ఏడిఈ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురాలసోఫా, వడ్డేపల్లి, రామారాం,రాంసాగర్, వీర్‌నగర్, మాచిన్ పల్లి, అనాజీపూర్, రాయపోల్, మంతూర్, కొత్తపల్లి, దౌల్తాబాద్, గొడుగు పల్లి, మహ్మద్ షాపూర్, దీపాయంపల్లి,ముబారస్ పూర్, ఇందుప్రియాల్ గ్రామాలలో అన్ని వ్యవసాయ, ఇండస్ట్రియల్, విద్యుత్ వినియోగందారులకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించగలరని తెలిపారు

సీఎం మెప్పు కోసం విమర్శలు

నవతెలంగాణ-చిన్నకోడూరు



రేవంత్ రెడ్డి మెప్పు పొందడానికే మైనంపల్లి హనుమంతరావు పదేపదే కేసీఆర్, హరీశ్‌రావుల పైన విమర్శలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ ఎలా నిర్మాణం చేశారు. ఎంతవరకు రైతులకు సాగునీరు అందుతుందని పూర్తి అవగాహన లేకుండా మాట్లాడడం ఆయనకే సాధ్యమవుతుందని తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. ఉద్యమం జరిగినప్పుడు మైనంపల్లి హనుమంతరావు ఎక్కడ ఉన్నావని ప్రశ్నించారు. కార్యక్రమంలో గంగాపూర్ సొసైటీ చైర్మెన్ కనకరాజు, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు కీసరి పాపయ్య, బీఆర్ఎస్ నాయకులు కొండం రవీందర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్, పానుగంటి రమేష్, రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు పంపరి కనకయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు

మండల ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

- మ్యాకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు, ఆడపడచులు ఔన్నత్యానికి ప్రతీకైనా బతుకమ్మ పండుగను మండల ప్రజలందరు సంతోషంగా చేసుకోవాలని బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ సూచించారు. బతుకమ్మ పండుగా ప్రారంభోత్సవం సందర్భంగా మండల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు అడపచులు అందరూ కలిసి ఆడే గోప్ప పండగ బతుకమ్మ అని, దేశంలోనే పూలను పూజించి, ప్రకృతి ని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, అలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందన్నా రు. కేసీఆర్ నాయకత్వం లో ప్రతి ఏటా తెలంగాణ ప్రభుత్వ బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరల పంపిణి చేశామని గుర్తు చేశారు. ఈ పండుగను ప్రజలందరు వేడుకగా, ఆనందోత్సాహాలతో చేసుకోవాలని కోరుకున్నారు.

దసరా సెలవుల్లో ఊళ్లకు వెళుతున్నారా జాగ్రత్త

- సీపీ. డాక్టర్ బి. అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

బతుకమ్మ, దసరా పండుగల రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు. దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు బంగారం దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలని, దొంగతనాల నివారణకు తాము పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఉదయం వేళలలో పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, తదితర వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలని, రాత్రివేళ అనుమానంగా కాలనీలో సంచరిం చేవారి గురించి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. కాలనీ ల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరమని, దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా వుండాలని, అత్యవసర సమయంలో డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు.

మైనంపల్లి పై వంటేరు విమర్శలు తగవు

- డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పై బీఆర్ఎస్ నాయకులు వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆయన ఇంటిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మైనంపల్లి హనుమంతరావు లేనిది ప్రతాప్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేదని ఆయన అన్నారు. 2009లో టిడిపి టికెట్ ప్రతాప్ రెడ్డికి మైనంపల్లి హనుమంతరావు ఇప్పించినట్లు ఆయన గుర్తు చేశారు. 2018లో కాంగ్రెస్ టికెట్ తాను ఇప్పించినట్లు నర్సారెడ్డి తెలిపారు. నీ రాజకీయ బతుకు ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చిందో ఒకసారి ఆలోచించుకోవాలని అన్నారు. పార్టీలు మారుతూ కోట్ల రూపాయలు సంపాదించినట్లు వారు విమర్శించారు.

నేడు ముగ్గురు మంత్రులు రాక..

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు. ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ హాజరవుత ున్నట్లు ఆయన పేర్కొన్నారు. సభను విజయ ంవంతం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కె ట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, పార్టీ నాయకులు రాములు గౌడ్, సుభాష్, రవీందర్ రెడ్డి, యాదగిరి, శివారెడ్డి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్, గజ్వేల్



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సీఐ బి. సైదా అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంబైండ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్‌లో ఎన్సీసీ విద్యార్థులకు సైబర్ నేరలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు సామాజిక మాధ్యమాల్లో ప్రొఫైల్ పిక్చర్ గా తమ చిత్రాన్ని ఉంచుకోరాదన్నారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ కు సమాధానం ఇవ్వవద్దన్నారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల వలలో పడితే భయపడకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రస్తుతం యువతను చెడుదారిలోకి వేలుతున్నరని, మరో సమస్య మత్తు పదార్థాలు సేవించడం అలాంటి వ్యసనాలకు దూరం గా ఉండాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు అయితే వారిని కౌన్సిలింగ్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలిగినప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుంద ని, ప్రజల కు అవగాహన కల్పించాలని ఎన్సిసి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో 33 బెటాలియన్ సంగారెడ్డి ఆడం ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి ఎం ఎస్ రావు, సిఐ సైదా కి మెమెంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్, రామ్ హరి ఎ ఎస్ ఓ, డాక్టర్ ఆర్ మహేందర్ రెడ్డి, ఎన్సిసి క్యాడేట్స్, పాల్గొన్నారు.

విమర్శలు మాని ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాలి

- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్ పై విమర్శలు మానుకొని ముంపు గ్రామాల ప్రజలను ముందు ఆదుకోవాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు చురుకలు అంటిం చారు. స్థానిక విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముందు భాషను మార్చుకొని రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను గౌరవించడం నేర్చుకోవాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులకు ఇల్లు నిర్మించి ఇచ్చామని మిగతా మౌలిక సదుపాయాలు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. వాటిని ఏర్పాటు చేయకుండా ప్రతిపక్షాలపై దాడి చేయడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. హరీశ్‌రావు నాయకత్వంలో గజ్వేల్ మండలం కొలుగూరు గ్రామంలో147 మందికి దళితులకు ట్రాక్టర్లు పంపిణీ చేసి ఉపాధి చూపించామని గుర్తు చేశారు. 14ఏళ్ల పోరాటం చేస్తేనే రాష్ట్రం వచ్చిందని వచ్చిన రాష్ట్రంలో పదేళ్ల కేసీఆర్ అభివృద్ధి చేసి దేశంలోనే గుర్తింపు పొందిన విషయాన్ని అధికార పార్టీ నాయకులు మర్చిపోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఉన్నంత స్థాయి పదవులు పొందిన మైనంపల్లి హనుమంతరావు భాషను నేర్చుకోకపోవడం తగదన్నారు. ఇంటింటికి తాగునీరు ఇచ్చిన ఘనత కెసిఆర్ కుందని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి ఇతర దేశ ప్రజలు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభినందించారని ఆయన గుర్తు చేశారు. అదే స్థాయిలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కూడా అభివృద్ధి చేసి గౌరవించబడాలని తన ఉద్దేశం అన్నారు.

గాంధీ జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-సిద్దిపేట

గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, కమిషనర్ ఆశ్రిత్ కుమార్, ఏఈలు, మున్సిపల్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

బహుజన బతుకమ్మకు తరలిరండి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో బుధవారం బహుజన బతుకమ్మ పోస్టర్‌ను జేఏసీ నాయకులు మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో పుట్టి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న బతుకమ్మ సాంప్రదాయం అందరికీ ఎంతో గర్వకారణం అన్నారు. భోజన బతుకమ్మ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే వేడుకలు ఈనెల హుస్నాబాద్‌లో ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అరుణోదయ విమలక్క రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, జెఏసి నాయకులు ముక్కెర సంపత్ కుమార్, తోందూరి ఎల్లయ్య, పొడిసెట్టి కుమారస్వామి, గంపల శ్రీనివాస్, జక్కుల రమేష్, ఏపీవో ప్రభాకర్, ఏపీఎం శ్రీనివాస్, కార్యదర్శి లక్ష్మీకాంతరావు, తదితరులు పాల్గొన్నారు.

శివసేన యూత్ నూతన కార్యవర్గ ఎన్నిక



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని శివసేన యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏలిగే సతీష్, ప్రధాన కార్యదర్శిగా కౌడగాని తిరుపతి, ఉపాధ్యక్షుడిగా మాసం సంపత్ ఎన్నికైనట్టు యూత్ సభ్యులు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువ కప్పి సన్మానించారు.

మల్కాజ్గిరి ప్రజలు చీకొడితే.. ఇంకా నీకు బుద్ధి రాలేదా..?


-మైనంపల్లి పై మండిపడ్డ ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

మల్కాజ్గిరి ప్రజలు తగిన బుద్ధి చెప్పి చీ కొట్టిన మైనంపల్లి హనుమంతరావుకు ఇంకా బుద్ధి రాకపోవడం సిగ్గుచేటని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి విమర్శించారు. గజ్వేల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టికెట్ల కోసం కేసీఆర్ ఇంటి చుట్టూ తిరిగినప్పుడు ఇవన్నీ గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. హరీశ్‌రావు, కేటీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు మైనంపల్లి హనుమంతరావు లేదని హెచ్చరించారు. నిర్వాసితుల సమస్యలు తీర్చేందుకు రూ 400 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒప్పించి మెప్పించి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాల తప్ప ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం కాదని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, దుర్గాప్రసాద్, అత్తిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులను పరిశీలించిన డీఆర్డీవో



నవతెలంగాణ-మర్కుక్

బతుకమ్మ పండుగా సందర్భంగా గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా చెరువుల వద్ద వీధీపాలను ఏర్పాటు చేయాలని డీఆర్డీవో పీడీ, మర్కుక్ ప్రత్యేకా ధికారి బాలకృష్ణ సూచించారు. మండల కేంద్రమైన మర్కుక్ పాత చెరువు బుధవారం పరిశీలించారు. బతుకమ్మ పండుగా సందర్భంగా ప్రజలకు ఇబ్బందు లు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, పంచాయతి కార్యదర్శి శాంతి, తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నికలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు బుధవారం నిర్వహించినట్టు సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా మొగిలి రమేష్, ఉపాధ్యక్షుడిగా ఉప్పునీటి రాజకుమార్, కోశాధికారిగా టేకు రమేష్, ప్రధాన కార్యదర్శిగా లింగాల శంకర్, సహాయ కార్యదర్శిగా దాసారపు రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా గంధం ఆంజనేయులు, వద్లూరీ రమేష్, సలహాదారులుగా గొల్లపల్లి శ్రీనివాస్, కుట్కోజుల సదానందం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కార్యవర్గ సభ్యులు తెలిపారు.

దుబ్బాకలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ -దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గాంధీజీ జయంతి వేడుకలను 7, 8 ,9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి హాజరైనారు. వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని చైర్ పర్సన్ వనిత చేతుల మీదుగా ఆవిష్కరించిన అనంతరం పూలమాలవేసి స్మరించుకున్నారు. ముందు దుబ్బాక పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్‌తో కలిసి వనిత భూమిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ పెంటమ్మ, ధర్మాజీపేట వార్డు ప్రజలు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణం10వ వార్డు నిరుపేద కుటుంబానికి చెందిన డీకొండ మేర వాణి(37), గత కొంత కాలంగ క్యాన్సర్ వ్యాదితో బాదపడుతు చనిపోవడం జరిగింది. ఆమె భర్త డీకొండ శ్రీనివాస్ రెండేళ్ల క్రితం గుండె పోటుతో మరణించారు. ఇద్దరు కుమారులు. కుటుంబానికి అయిన మేర శ్రీనివాస్ మిత్రులు అందరు కలిసి సావు ఖర్చులకు రూ. 28 వేల ఆర్థిక సాయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటుకు శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, గుర్రం శ్రీకాంత్ చౌదరి, కొట్టాల శ్రీనివాస్, పెద్దూరి శ్రీను, యాట ఆంజనేయులు, తంగెళ్ళపల్లి భగవంతుచారి, దొంతుల ఆనంద్, కొండాపురం యాదగిరి, పడిదం మహెందర్ రెడ్డి, పాల్గొన్నారు.

పీఆర్టీయు ఆధ్వర్యంలో గాంధీ జయంతి



నవతెలంగాణ-తొగుట

పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి నిర్వహించారు. తొగుట పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం 155 గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పులా మాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు సోమగారి నాగిరెడ్డి, తాతిరెడ్డి హనుమారెడ్డి, బి మల్లారెడ్డి, సిద్దేశ్వర్, సాయిరి రాంబాబు, తొగుట మండల అధ్యక్షులు పుల్లగుర్ల రామచంద్రారెడ్డి, కార్యదర్శి సురేందర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, శంభు రెడ్డి తదితరులు ఉన్నారు.

గాంధీకి నివాళ్లర్పించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో 155 వ గాంధీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి గుప్తా, ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. వారు మాట్లాడుతూ.. సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మర్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వచ్ఛ, స్వతంత్రాలు అందించిన మన జాతిపిత మహాత్మ గాంధీ అని అన్నారు. ఈ సందర్భంగా ఆ మహానీయుని స్మరించుకుంటూ, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అ మహనీయానికి ఘన నివాళులర్పించారు. అలాగే స్వచ్ఛత హి సేవ కార్యక్రమం భాగంగా ఈరోజు చివరి రోజు సందర్భంగాలకు, మున్సిపల్ సిబ్బంది కీ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జక్కీద్దీన్, మున్సిపల్ కమీషనర్ నర్సయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎంగాలి భూదయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్ల వారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంది రాజు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 3 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఎంగలి భూదయ్య మృతి చెందడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబొయిన అనిల్, గ్రామ మాజీ సర్పంచ్ పాతుకుల లీలదేవి వెంకటే శం, సీనియర్ నాయకులు ఒలపు నారాయణ, బెజనబోయిన రాములు, షఫీ, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు బెజ్జనబోయిన ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మిద్దె సంతోష్ , స్వామి, ప్రశాంత్, సాజి ద్, పిట్ల స్వామి తదితరులు ఉన్నారు.

ఆడపడుచులకు కోలాటం కోలలు అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రం ఎస్సీ కాలనీలోని ఆడపడుచులకు కోలాటం కోలలు కాంగ్రెస్ యూత్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవులపల్లి రాజు సహకారంతో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, దేవులపల్లి రాజు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగకు ఆడుకోవడానికి కోలలు మహిళలు అడిగిన వెంటనే వాళ్ళకు అందజేశామన్నారు. సహకరించిన దేవులపల్లి రాజుకు కాలనీ ఆడపడుచులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోనేపల్లి శివ ప్రసాద్ గౌడ్, దేవులపల్లి ప్రసాద్, దేవులపల్లి శ్రీకాంత్, దేవులపల్లి చింటూ, పాపిగారి లక్ష్మణ్, దేవులపల్లి అనిల్ పాల్గొన్నారు

గాంధీజీ అశయ సాధనకు యువత సాగాలి



నవతెలంగాణ-మర్కుక్

గాంధీజీ కలలు కన్న అశయ సాధన కోసం యువత ముందుకు సాగాలని మర్కుక్ తహసీల్దారు అరిఫా అన్నారు. మండలంలోని చేబర్తి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ 156 జయంతి వేడుకలను సారథి ఫౌండేషన్ చైర్మెన్ గుడాల శేఖర్ గుప్తా అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరిఫా మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చిరస్మరణీయుడని, అహింస మార్గంతో విదేశీ కబంధ హస్తాల నుంచి భారతదేశానికి విముక్తి చేయడంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సిద్దేశ్వర్, వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఉప సర్పంచ్ స్వామి, మర్కుక్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గ్యార మల్లేశం, నాయకులు సంజీవ్, జయరాం, ఆంజనేయులు, బాల నర్సయ్య, తోట బాలకృష్ణ, కొత్త శ్రీనివాస్, గుడాల నరేష్, నవీన్, తోట గంగాధర్, గ్యార నవీన్, అంగన్వాడీ, టీచర్లు,ఆశ వర్కర్లు, యూత్ సభ్యులు గ్రామస్థులు తదితరులున్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్ పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

గాంధీ జయంతి సందర్భంగా ఐఎంఏ సిద్దిపేట శాఖ వారు రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, ఆపిల్ పంపించేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చందర్, జనరల్ సెక్రెటరీ డాక్ట ర్ గణేష్, ట్రెజరర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ అరుణ్ సంతోష్, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ సురేష్, డాక్టర్ వేణుగోపాల చారి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మాముల , గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త జగ్గని యోహాను మృతి చెందడంతో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సుందరగిరి సత్యనారాయణ గౌడ్, మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఇండ్ల చంద్రమౌళి, కట్టా లింగం, జగ్గని సుధాకర్, కొండ్ర నర్సింగరావు ,జగ్గని దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు. స్వీట్లు , పండ్లు పంపిణీ చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-వర్గల్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో గాంధీ జయంతిని వేడుకలను గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి గాంధీజీ సేవలను స్మరించుకుని ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఉపాధిహామీ, స్వచ్ఛత హి సేవ, ముగింపు కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధిహామీ పనులను గుర్తించారు. మండలంలోని తునికి ఖల్సా గ్రామంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకురాలు, పాల్గొన్నారు.



గౌరవెల్లి నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-అక్కన్నపేట

గాంధీజీ బాటలో నడుద్దాం


- చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ -దుబ్బాక

సత్యం,ధర్మం,అహింస అన్న ఆయుధాలతో తెల్ల దొరల నుంచి భారతదేశానికి విముక్తి కల్పించి దేశ ప్రజలకు స్వాతంత్రాన్ని అందించిన మహాత్మా గాంధీజీ చూపిన బాటలో నడుద్దాం అని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా బుధవారం దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి స్మరించుకున్నారు.ఆయన వెంట కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్, మండల అధ్యక్షులు నర్మెట యేసు రెడ్డి, కొంగర రవి, జిల్లా నాయకులు అనంతుల శ్రీనివాస్, పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలతో ఘన నివాళి



నవతెలంగాణ-గజ్వేల్

మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రాలను ఆవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యక్రమంలో బుధవారం ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ మహనీయులు మన దేశానికి ఎంతో సేవ చేశారని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. మాజీ ప్రధాని నేటి నాయకులకు ఆదర్శప్రాయుడు, నిరాడంబరుడు, నిష్కలంక దేశభక్తుడు, నిజాయితీకి నిలువుటద్దం, దార్శనికుడు లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు.

గరీబోళ్ల నాయకుడు రామలింగారెడ్డి



నవతెలంగాణ -దుబ్బాక

దివంగత మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి గరీబోళ్ల నాయకుడని జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి అన్నారు. రామలింగారెడ్డి జయంతి సందర్భంగా బుధవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్దనున్న రామలింగారెడ్డి విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-తొగుట

బూదయ్య కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎంపీటీసీ కంకణాల నరసింహులు అన్నా రు. మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన ఎంగలి బూదయ్య అస్వస్థతకు బుధవారం గురయ్యాడు. కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికి త్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ మృతదేహానికి నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి రూ. 2500 ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో కత్తుల రమేష్, బెజనమైన శ్రీనివాస్, తిప్ప రమైన స్వామి, బెజనమైన సందీప్, ప్రశాంత్, భాస్కర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు, సైనికులను చైతన్యపరిచిన నిస్వార్థ నాయకుడు



నవతెలంగాణ- రాయపోల్

భారతదేశంలో రైతులు సైనికులను చైతన్యవంతం చేయడం కోసం జై జవాన్ జై కిసాన్ వంటి నినాదాలతో చైతన్యపరిచిన నిస్వార్థ నాయకుడు లాల్ బహుదూర్ శాస్త్రి అని దౌల్తాబాద్ యువజన సంఘాల నాయకులు అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో శాస్త్రి 120వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..1965లో భారతదేశం పాకిస్తాన్‌తో యుద్ధం చేస్తున్నప్పుడు భారతదేశ రైతులు, సైనికులను చైతన్యవంతం చేయడానికి ఆయన రూపొందించిన ' జై జవాన్, జై కిసాన్ ' అనే నినాదంతో భారతదేశ ప్రజలు చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ యువజన సంఘాల నాయకులు ఆది మహేష్, పవన్, కనకరాములు, తరుణ్, ప్రభు,స్వామి, వీరేష్, రజనీకాంత్, శివ, నరేందర్, శ్రీశైలం, కరుణాకర్ పాల్గొన్నారు.

నీటి సంపులో పడి బాలుడు మృతి

నవతెలంగాణ-చిన్నకోడూరు

అరుబయట ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందిన సంఘటన చిన్నకోడూరు మండల పరిధిలోని మైలారం గ్రామంలో చోటుచేసుకుంది. చిన్నకోడూరు మండల పరిధిలోని కమ్మర్లపల్లికి చెందిన బాయికాని వేణుకు ముగ్గురు ఆడ పిల్లలు, ఒక మగ సంతానం. వేణు కుమారుడు రుద్రాన్ష్(3) బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో అరుబయట ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు నీటి సంపులో పడగా ఇంటి చుట్టుపక్కల వాళ్ళు వచ్చి చూసి బయటకు తీసి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

ఉమ్మడి దుబ్బాక మండలంలోని 155వ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, సెక్రటరీలు గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవ, గ్రామసభలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని అధికారులు ప్రజలకు హామీలిచ్చారు. పెద్ద గుండవెల్లి గ్రామంలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ బాలల హక్కుల గురించి వివరించి బాలలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే 1098కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, సెక్రటరీలు, ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు.

గ్రామ సభ అన్నారు జెండా ఎగరేసి వెళ్లారు..?



సమస్యలు చెప్పేందుకొస్తే అధికారులు లేని వైనం

నవతెలంగాణ - దుబ్బాక రూరల్

మండల పరిధిలోని పద్మనాభునిపల్లి అక్టోబర్ 2 గాంధీ జయంతి పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి స్వామి బుధవారం జాతీయ జెండా వేశారు. మంగళవారం గ్రామస్తులందరూ గాంధీ జయంతి, గ్రామ సభ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఒక రోజు ముందే ప్రకటించారు. కానీ బుధవారం జెండా ఎగరేసి గ్రామసభ నిర్వహణ మరిచిపోవడంతో తమ సమస్యలను చెప్పుకునేందుకు వెళ్లిన గ్రామస్తులకు చేదు అనుభవం ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా తాగు నీరు సరిగా సరఫరా కావడం లేదని, అలాగే పలువార్డుల్లో విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేసిన బల్బులు కొన్ని నెలలుగా వెలగడం లేదని, పండగవేళ గ్రామానికి వచ్చే రహదారి సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యను, బతుకమ్మ పండగ సందర్భంగా నేటి నుంచి సద్దుల బతుకమ్మ వరకు మహిళలు ఆడుకోవడానికి సౌకర్యాలు ఏర్పాటు , దసరా పండగ లోపు తమ సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలుపెందుకు వెళ్లిన మహిళలకు అక్కడ అధికారుల పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు.నెలలు గడుస్తున్న ప్రత్యేక అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఏవిధంగా స్పందిస్తారనేది ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు అంటున్నారు..

దేశం కోసం వారి త్యాగం, సేవలు ఎనలేనివి























నవతెలంగాణ-చేర్యాల

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం. నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు తాడెం రంజిత, తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్: గాంధీ చూపిన అహింస మార్గమే యువతకు ఆదర్శమని, గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు కావున గాంధీ చూపిన బాటలో గ్రామ స్వరాజ్య పాలనలో అభివృద్ధి చేసుకుందామని ఎంపీడీవో బాలయ్య అన్నారు. రాయపోల్ మండలం అరేపల్లి గ్రామంలో బుధవారం గాంధీ 155 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని తీర్మానించడం జరిగిందన్నారు. స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేయడం జరిగిందన్నారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయడం జరిగిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ పాత్ర ఎనలేనిదని సత్యం అహింస మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టడంలో కీలక పాత్ర పోషించారని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కరుణాకర్, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం భాస్కర్ పరమేశ్వర్ యాదయ్య పంచాయతి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో: భారతదేశ స్వాతంత్రం, దేశ నిర్మాణం కోసం గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చేసిన త్యాగం, సేవలు ఎనలేనివని వారు దేశం గర్వించదగ్గ నాయకులని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పబ్బ అశోక్ గుప్త అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీ చూపిన స్వరాజ్య పాలన మార్గంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని, అహింస మార్గమే నేటి యువతకు ఆదర్శమన్నారు.గాంధీ 155 వ,లాల్ బహుదూర్ శాస్త్రి 120 వ జయంతిల సందర్భంగా వాళ్ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి సేవలను వారి త్యాగాలను నేటి సమాజం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి పబ్బ మాధవి, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు పసుపునూరు పద్మ, పట్టణ అధ్యక్షులు గంప రవి, సభ్యులు పెద్ద శ్రీశైలం, అంజయ్య చంద్రం, బాలరాజ్, పాల్గొన్నారు.

గజ్వేల్: జాతి పిత మహాత్మా గాంధి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్టీయు గజ్వేల్ డివిజన్ ఆధ్వర్యంలో వారి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, సుధాకర్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, రవి కుమార్, నరసింహ, మొహినుద్దీన్, సురేష్, నరేష్, కవిత, సంగీత, సంతోష్, దామోదర్, ప్రవీణ్, కరుణాకర్ పాల్గొన్నారు

రాష్ట్ర పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి ఆధ్వర్యంలో: గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద బుదవారం రాష్ట్ర పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి చిరస్మరణీయులు అని వారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం జరిగిందని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గజ్వేల్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాలరావు పంతులు, ప్రభాకర్, నాయిని తిరుపతి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షుడు రాజు, కరుణాకర్ కీసర ప్రభాకర్ వెంకటేష్, ఆంజనేయులు, నాగరాజు, పాల్గొన్నారు.

యువత పుర ప్రముఖుల ఆధ్వర్యంలో: గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద బుదవారం గజ్వేల్ యువత పుర ప్రముఖుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి చిరస్మరణీయులు అని వారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం జరిగిందని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు బండారు రామ్ పానీదర్ రావు, పరమేశ్వరచారి, యువజన ప్రతినిధులు మల్లికార్జున్, శిలసారం ప్రవీణ్, గుంటుకు శ్రీనివాస్, మనోహర్ యాదవ్, గంగిశెట్టి నర్సింలు, గుంటిపల్లి కుమార్, మద్ది నరేందర్, కేతోజీ వినోద్ అశోక్, అరవింద్, ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి : అక్బర్ పేట- భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ 155 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులర్పించారు . ఈ సంద్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలతలు మాట్లాడుతూ... స్వతంత్ర సమరయోధుడు గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ప్రతాప్ అనసూయ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, తాళ్ల అంజాగౌడ్, ఎల్లన్న గారి మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.

మద్దూరు: మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశంతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి శంకర్ గౌడ్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ములుగు: సిద్దిపేట జిల్లా ములుగు మండలం లోని అన్ని గ్రామాలలో బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన సందర్భంగా ములుగులో గ్రామపంచాయతీ వద్ద కాంగ్రెస్ నాయకులు గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ములుగు మండలం తునికి బొల్లారంలో మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ములుగు మండల పీఆర్టీయూ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ములుగు గ్రామపంచాయతీ కార్యదర్శి శోభ, గజ్వేల్ యూత్ విభాగం అధ్యక్షులు కడపల కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, ములుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ నరసింహులు, మాజీ వార్డ్ మెంబర్ చాకలి రాజు, ఘోషి రెడ్డి, ముత్యం రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తొగుట: శాంతియుతంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయులు మహాత్మాగాంధీ అని మాజీ ఎంపీ టీసీ వేల్పుల స్వామి అన్నారు. మహా త్మ గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఎల్లారెడ్డి పేట గ్రామంలో మహాత్ముడి విగ్రహానికి బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గాంధీ చిత్ర పటలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

బెజ్జంకి: మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు ప్రారంభం













నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఎంగిలి పూలతో ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగను ఆర్‌అండ్ఆర్ కాలనీలో మహిళలు ఘనంగా నిర్వహించారు తొగుట మండలం పల్లెపహాడ్ గ్రామంలో బుధవారం మహిళలు చిన్నారులు బతుకమ్మ పేర్చి,ఆటలు ఆడారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఎంతో ఘనంగా నిర్వహించే బతుకమ్మ పండుగను మొదటి రోజు నుంచి తొమ్మిది రోజులు నిర్వహిస్తామన్నారు. ఎంగిలి పూలతో మొదలై సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయన్నారు.ఉదయం బతుకమ్మ పేర్చి ఒక్క చోట పెట్టి సమూహంగా,కలిసి స్నేహాభావంగా,ఆప్యాయంగా పలకరించుకునే ఏకైక పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు : తెలంగాణ గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టేలా బతుకమ్మ పండుగ బుధవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు ప్రతి ఏటా భాద్రపద అమావాస్య అంటే మహాలయ అమావాస్య (పెతర మాసం) నాడు ప్రారంభమవుతాయి. వివిధ గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మను పెట్టి పాటలు పాడారు. రాత్రి వరకు ఆడుతూ పాడుతూ వెళ్లి బతుకమ్మను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

సిద్దిపేట: ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ పండుగ బుధవారం సిద్దిపేట వాడవాడల ఘనంగా ప్రారంభమైంది. మహిళలు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి, వాడవాడలా వివిధ కూడళ్లలో బతుకమ్మలను పెట్టి, లయబద్ధంగా ఆటలు ఆడారు. తెలంగాణ వీర గాథలు, అన్నాచెల్లెళ్ల మధ్య సంబంధాలు, తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో జరిగిన పోరాటాల గురించి పాటల రూపంలో పాడుతూ బతుకమ్మ పండుగ మొదటి రోజును ఘనంగా చేసుకున్నారు. పట్టణంలోని వివిధ కోమటి చెరువు, ఎర్ర చెరువు, నర్సాపూర్ చెరువుల్లో బతుకమ్మలను మహిళలు నిమజ్జనం చేశారు. తెచ్చుకున్న ప్రసాదాలను ఒకరికొకరు పంచుకున్నారు. పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

తొగుట: మండల వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. మండలంలోని అన్ని గ్రామా లలో, ఆర్ అండ్ ఆర్ గ్రామాలలో బతుకమ్మ బుధవారం నిర్వహించు కున్నారు. తొమ్మిది రోజుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఎంగిలి పులా బతుకమ్మ తో సంబరాలు ప్రారంభమ య్యాయి.

గజ్వేల్ : బతుకమ్మ సంబరాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఎంగిలి బతుకమ్మతో మొదలై 9 రోజులపాటు బతుకమ్మ సంబరాలను మహిళలు చిన్నారులు నిర్వహించుకుంటారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలో మహిళలు బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో అలరించారు. స్థానిక అయ్యప్ప నగర్ లో పెద్ద ఎత్తున బతుకమ్మలు పేర్చి మహిళలు సంబరాలు నిర్వహించుకున్నారు.

రాయపోల్: ఏ దేవుడిని కలవాలన్న పువ్వులను ఉపయోగించి పూజలు చేస్తారు. కానీ పూలనే పూజిస్తూ తొమ్మిది రోజులు మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించే సాంప్రదాయం రాష్ట్రంలోనే ఉంది. బుధవారం మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సంబరాలు గ్రామాలలో కొనసాగాయి. బతుకమ్మ సంబరాలను కుటుంబ సభ్యులు, ఆడపడుచులు అత్యంత వైభవంగా చేసుకుంటారు. తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. మహిళలతో పాటు కుటుంబ సభ్యులు అందరూ కలిసి గ్రామాలలోని చెరువులో నిమజ్జనం చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగ గుర్తించి ఘనంగా నిర్వహిస్తోంది.

దుబ్బాక నిధులు సిద్దిపేటకు పోతే ప్రోటోకాల్ గుర్తు రాలేదా..?

- దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఎంపీగా పదేళ్లు పని చేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో దుబ్బాక నిధులు సిద్దిపేటకు పోతే ప్రోటోకాల్ గుర్తు రాలేదా అని, ఓటుకు రెండు వేలిచ్చి ఎమ్మెల్యేగా గెలిచినా కొత్తకు కొత్తగా ప్రోటోకాల్ గుర్తుకొచ్చాయి. తాజాగా మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో చేసిన పోస్టుల వెనుక కొత్త ప్రభాకర్ రెడ్డి హస్తం ఉందని, వారిపై వారి అనుచరులపై ప్రభుత్వం చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండల కేంద్రంలోని సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోయిన కూడా మదమెక్కి సోషల్ మీడియాలో మంత్రిపై చేసిన అసత్య ప్రచారాలు చేశారాని, ఆ ప్రచారాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లా మంత్రి దుబ్బాక నియోజకవర్గానికి వస్తే గౌరవించాల్సింది పోయి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన ఈ బీఆర్ఎస్ పార్టీని, ఆపార్టీ నాయకుల్ని ఏమనాలన్నో తెలియడం లేదన్నారు. రాష్ట్ర మంత్రి వస్తే సమస్యలు చెప్పి పరిష్కారం అడగాల్సింది పోయి ప్రోటోకాల్ పేరుతో కొత్త ప్రభాకర్ రెడ్డి డ్రామాలు ఆడారని మండిపడ్డారు. ఓటుకి రెండువేలు ఇచ్చి మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ లో అక్రమంగా సంపాదించిన డబ్బుతో ప్రజల మెప్పు పొందక గెలిచాడని అన్నారు. ఇకనైనా కొత్త ప్రభాకర్ రెడ్డి మహిళల పట్ల



గౌరవాన్ని నేర్చుకోవాలని లేకపోతే భవిషత్లో ప్రజలే బుద్ది చెబుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొంగరి రవి, ఉపాధ్యక్షులు కదుదురి నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, పిఏసీఎస్ వైస్ చెర్మెన్ కాల్వ నరేష్, దుబ్బాక అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉషయ్యగారి రాజిరెడ్డి, మున్సిపల్ సెక్రటరీ మంద శ్రీనివాస్, తదితరులున్నారు.

మంజీర స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

గాంధీ జయంతి సందర్భంగా మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంజీరా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మానయ్య, మచ్చేందర్, మొగులయ్య, చిలిపిశెట్టి మల్లయ్య, సురేష్ పాల్గొన్నారు.

గాంధీ జయంతి నాడు కల్లు విక్రయాలు





నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు విచ్చలవిడిగా కల్లు అమ్మ కాలు కొనసాగాయి. మహాత్మా గాంధీ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ గాంధీ జయంతి నాడు ఎలాంటి మద్యం కానీ కల్లు గాని అమ్మ వద్దని నిబంధనలు ఉన్నాయి. మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. నస్కల్ గ్రామంలో కలిపిన కల్లు నగరం గ్రామంలో కూడా అమ్ముతున్నారు. ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం వలన కల్లు కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చిన రీతిలో రెచ్చిపోతున్నారని పలువురు వాపోతున్నారు. కల్తీ కల్లు అమ్ముతున్న నస్కల్ కల్లు కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ మండలం మక్తా భూపతి పూర్ గ్రామానికి చెందిన క్రరోశ మల్లేశం ఇటీవల ఘనపూర్ మండలం నాగపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోతే ఆ బాధ వర్ణనాతీతమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పిల్లల్ని చదివించి ప్రయోజకులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజా గౌడ్, మాజీ సర్పంచ్ సుంకరి నర్సిములు, గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, నాయకులు ఇక్బాల్, ముష్టి గంగయ్య, బండమీది దుర్గయ్య, బాలరాజ్, సోషల్ మీడియా ఇంచార్జి పోకల మహేష్, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, చిత్రలేఖనం విజేతలకు బహుమతుల ప్రధానం

మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

నవ తెలంగాణ-తూప్రాన్



గతవారం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేశారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారుల సంస్థ ఆదేశాల మేరకు జీఎంఆర్ పోచంపల్లి హైవేస్, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, మున్సిపల్ కౌన్సిల్ సౌజన్యంతో పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ రకాల అంశాల్లో రాణించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మాట్లాడుతూ చిత్రలేఖనం ద్వారా మంచి గుర్తింపును పొందవచ్చన్నారు. విద్యార్థులను వివిధ అంశాల్లో ప్రోత్సహిస్తున్న జీఎంఆర్ సంస్థలను అభినందించారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు పల్లెర్ల రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, నారాయణ గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, మధు, జీఎంఆర్ సిబ్బంది చరణ్ కుమార్, నీలేష్ కుమార్ సింగ్, రమేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

చిన్న, సన్నకారు రైతుల కోసమే నల్లవాగు ప్రాజెక్ట్

నవతెలంగాణ-కల్హేర్

నల్లవాగు ప్రాజెక్టు నిర్మాణం చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూర్గుల పోచయ్య, గుండు నరేందర్ సీడీసీ మాజీ చైర్మెన్ నరసింహారెడ్డి , పార్టీ రాష్ట్ర నాయకులు జి దేవదాస్ అన్నారు. వారు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నల్లవాగు ప్రాజెక్టు చివరి ఆయకట్టు అయిన కల్హేర్ , మార్డి, ఇంద్రనగర్ గ్రామాల భూములకు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే రెండు పంటలకు నీలు ఇచ్చారని గుర్తు చేశారు. పేద రైతులకు అందాల్సిన నీటిని అనాదిగా టీడీపీ, బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన భూస్వాములు దోపిడీ చేశారని ఆరోపించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఒక్క ఎకరం కూడా ఎండకుండా నీటిని సరఫరా చేయాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారి చేశారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలను గ్రహించి తప్పుడు ప్రచారాలను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బూరుగుల పోచయ్య, సీడీసీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, గుండు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వై.రవీందర్ రెడ్డి, దేవదాస్, సంజీవ రెడ్డి, గోపాల్ రెడ్డి, సాయిలు, రాపర్తి రవి, హనుమన్లు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ సభ

నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో పంచాయితీ కార్యదర్శి నాగభూషణం ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ ఆనంద్, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్.ఈ.ఓ శ్రీనివాస్‌లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామ సభ నిర్వహణకు ముందు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ రాష్ట్ర సేవా దళ్ కార్యదర్శి యాదగిరి యాదవ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల సమస్యలను తీర్చడంలో అలసత్వం వహించవద్దని కోరారు. అన్ని శాఖల అధికారులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రజా పరిపాలనలో అధికారులకు ఏమైనా సమస్యలు ఎదురైతే తన దృష్టి కి తేవాలని, తాను రాష్ట్ర నాయకత్వం తో మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్లతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, మండల నాయకుడు అంచనూరి రాజేష్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ కుటుంబ సంక్షేమమే తమ లక్ష్యం

పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని గౌతపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ , ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్, మండల అధ్యక్షుడు సునీల్, ప్రధాన కార్యదర్శి బుచ్చి రాములు ఆధ్వర్యంలో ఒక్క లక్ష రూపాయల చెక్కును శ్రీనివాస్ భార్య అనితకు మంగళవారం అందించారు. అనంతరం పిఆర్టియు సభ్యులు మాట్లాడుతూ శ్రీనివాస్ మరణం వారి కుటుంబానికి, ఉపాధ్యాయ లోకానికి తీరని లోటన్నారు. ఉపాధ్యాయ కుటుంబానికి బాసటగా నిలవడానికి కృషి చేస్తుందని టిఆర్టియు సభ్యత్వం ఉన్నందున లక్ష రూపాయల చెక్కును అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-కొల్చారం



కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి లచ్చమ్మ (56) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న మండల గౌడసంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ.5వేలను అందజేశారు. ఆయన వెంట నాయకులు ధనరాజ్, గోపాల్, సత్యనారాయణ, చింతల భాగయ్య, చలం యాదగిరి తదితరులు ఉన్నారు.

ఎంబీబీఎస్ ర్యాంక్ సాధించిన దినేష్ రాథోడ్

నవతెలంగాణ-కొల్చారం



మండలంలోని అచ్చన పల్లి తాండకు చెందిన రమావత్ లాల్య కుమారుడు దినేష్ రాథోడ్ ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఎంబీబీఎస్‌లో సీటు సాధించినట్లు దినేష్ రాథోడ్ బుధవారం తెలిపారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన విద్య పట్ల ఉన్న ఆసక్తితో ఉన్నత చదువులు చదివి వైద్య ప్రవేశ పరీక్ష నీట్ 2024లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వైద్యుని కావాలని, సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఒక సంవత్సరం పాటు కష్టపడి చదివి నీట్-2024లో 720కి 462 స్కోర్ సాధించి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ చేవెళ్లలో ఎంబీబీఎస్ సీట్ రావడం జరిగిందన్నారు.

గాంధీ సేవలను కొనియాడిన చైర్ పర్సన్

నవ తెలంగాణ-తూప్రాన్



పట్టణంలోని పాత గాంధీ విగ్రహం ఉన్న స్థలంలోని మహాత్మా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ బుధవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్య పోరాటంలో కీలకమైన పోరాటం చేశారన్నారు. గాంధీజీ చేసిన క్విట్ ఇండియా ఉద్యమంలో వారి పాత్రను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, నారాయణ గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, మామిడి వెంకటేష్, రవీంద్ర గుప్తా, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, మధు ,వినోద్, ఇర్ఫాన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నవ తెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన దండు నరేష్ (42) పురుగుల మందు తాగి మృతి చెందాడు. మృతుని భార్య స్వప్న తెలిపిన వివరాల ప్రకారం గత కొద్దిరోజుల క్రితం నరేష్ బతుకుదెరువు నిమిత్తం దుబాయ్‌కి వెళ్లగా ఆరోగ్యం బాగాలేక తిరిగి ఇంటికి వచ్చాడు. గత కొద్దిరోజుల నుంచి నరేష్‌కు సరైన పని దొరకక ఆర్థికంగా ఇబ్బంది పడడం వల్ల అప్పుల పాలయ్యాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు పురుగుల మందు సేవించగా చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 9:12 గంటలకు మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కాసింపూర్ గ్రామానికి చెందిన స్వప్నకు రూ. 60 వేలు, రజాక్ పల్లి గ్రామానికి చెందిన వి ఎల్లయ్యకు రూ. 11 వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నీలా కనకరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో చెక్కులు మంజూరు చేయించడం జరిగిందని, లబ్ధిదారుల తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుంట దేవిద్, వొజ్జ శ్రీకాంత్, కుంట స్వామి, కుంట మధు, బక్కోళ్ల కనకరాజు బక్కోల పరుశరాములు రేగుల కనకరాజు వజ్జ మల్లయ్య వొ జ్జ గుట్టయ్య, నీల బాబు, పాల్గొన్నారు.

మొదలైన బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-నార్సింగి



మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలయ్యాయి. బతుకమ్మ పండుగ అంటే మహిళలం దరూ సంతోషంగా, ప్రకృతితో మమేకమై నిర్వహించుకునే పండుగ బతుకమ్మ పండుగ. ఒక్క తెలంగాణ రాష్ట్రం లోనే పువ్వులను పూజించే ఆచారాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారు. ఎంగిలి పూల బతుకమ్మ తో ఈ పండుగ ప్రారంభం అయి సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది.. పంట పొలాల నుండి గునుగు పువ్వు, తంగేడు పువ్వు ఇలా రకరకాల రంగు రంగుల పువ్వులతో బతుకమ్మను పేరుస్తారు, బతుకమ్మ వేడుకల్లో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవ రోజు నానే బియ్యం బతుకమ్మ, ఐదవ రోజున అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేప కాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజున వెన్నముద్దల బతుకమ్మ, ఇక చివరి రోజు అయిన తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మతో ఈ పండుగ ముగుస్తుంది. సద్దుల బతుకమ్మలో సాధారణ రోజుల కంటే ఎక్కువ మంది బతుకమ్మ తయారు చేసి నీళ్లలో నిమజ్జనం చేస్తారు. ఇదే రోజున నవరాత్రుల్లో భాగంగా దుర్గాష్టమి పండుగను నిర్వహిస్తారు.